తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

శనివారం 14 మార్చి 2026 | పేజీలు : 8


# సాంకేతిక లోపంలో చిక్కుకున్న 'గ్యాస్'

○ఓటీపీ లు రాక ఇబ్బందులు పడుతున్న గ్యాస్ వినియోదారులు
○యాప్ ఫోన్ సేవల్లో సాంకేతిక లోపాలు
○మోరాయిస్తున్న గ్యాస్ బుకింగ్ నంబర్స్
○గ్రామీణ వినియోగదారులు మరింత ఇబ్బందులు



**మణుగూరు, మార్చి 14 (జనంసాక్షి):**
వన్ టైం పాస్‌వర్డ్ (ఓ టి పి)రాక గ్యాస్ కోసం ఇబ్బంది పడుతున్న వినియోగదారులు గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత తప్పనిసరిగా రావాల్సిన వన్ టైం పాస్‌వర్డ్ చాలామందికి అందకపోవడంతో సిలిండర్ డెలివరీ ఆలస్యమవుతోంది. దీంతో వంటలు చేయలేక, హోటళ్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు ఓటీపీ విషయం తెలియక నేరుగా ఏజెన్సీకి వచ్చి గ్యాస్ ఎందుకు ఇవ్వమని గొడవకు దిగుతున్నారు. ప్రధానంగా ఇండియన్ ఆయిల్, భారత్ గ్యాస్, హెచ్‌పీ గ్యాస్ వంటి కంపెనీల ద్వారా గ్యాస్ తీసుకునే వినియోగదారులు ఈ సమస్య ఎక్కువగా ఎదుర్కొంటున్నారని సమాచారం. ఆధార్ లింకు లేకపోవడం మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు, సర్వర్ లోపాలు, మొబైల్ నంబర్ అప్‌డేట్ కాకపోవడం వంటి కారణాలతో ఓటీపీలు రాకపోతున్నాయని డిస్ట్రిబ్యూటర్లు చెబుతున్నారు.ఓటిపి లేకుండా సిలిండర్ ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని డెలివరీ సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. దీంతో బుకింగ్ చేసినప్పటికీ రోజులు గడుస్తున్నా గ్యాస్ అందడం లేదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, ఒంటరి మహిళలు, చిన్నపిల్లలున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.కొన్ని చోట్ల డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాల చుట్టూ వినియోగదారులు తిరుగుతున్నా స్పష్టమైన పరిష్కారం లభించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ఓటిపి సమస్య వల్ల మా రోజువారీ జీవనం అస్తవ్యస్తమైంది. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రత్యామ్నాయ విధానం అమలు చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

**మొరాయిస్తున్న గ్యాస్ బుకింగ్ నంబర్స్:**
మొరాయిస్తున్న గ్యాస్ బుకింగ్ నంబర్లు? వినియోగదారులకు తప్పని తిప్పలు గా మారాయి గత రెండు రోజులు నుంచి ఉదయం 6 నుంచి 8 గంటల వరకు సాయంత్రం 8 గంటల తర్వాత స్విచ్ ఆఫ్ అని వస్తోంది.వంట గ్యాస్ బుకింగ్ కోసం వినియోగదారులు వినియోగిస్తున్న టోల్‌ఫ్రీ, ఆన్‌లైన్ బుకింగ్ నంబర్లు తరచూ మొరాయిస్తున్నాయి. మిగతా 2లో



## ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలి

○మిర్యాలగూడ అభివృద్ధికి ఎమ్మెల్యే బత్తుల పిలుపు ○ప్రజాప్రతినిధులు గ్రామాలు, వార్డులలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**జనంసాక్షి,మిర్యాలగూడ:**
నూతనంగా ఎన్నికయిన ప్రజాప్రతినిధులు గ్రామాలలో, వార్డులలో పర్యటించి సమస్యసలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించవలసిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం రూపొందించి మిగతా 3లో



## పేదల సంక్షేమమే మా లక్ష్యం

○పేదోళ్ల పక్షనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ దైవం
○అందర్నీ అన్ని రంగాల్లో ఆదుకుంటాం, ఆదర్శంగా నిలుస్తాం
○మార్చి నెలాఖరుకు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి
○కామేపల్లి మండలంలో రూ.12.48 కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన

**కామేపల్లి,మార్చి 13 (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజక వర్గం పరిధిలోని కామేపల్లి మండల పర్యటనలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కామేపల్లి మండలంలో మిగతా 5లో

## ఏప్రిల్ 1 నుంచి అమలయ్యే 4 లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఉరితాళ్లు

### పగడాల శివ, పీవైఎల్ జిల్లా కోశాధికారి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 13 (జనంసాక్షి):** ఏప్రిల్ 1 నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఉరితాళ్లుగా మారనున్నాయని పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో తెలంగాణ ప్రగతిశీల నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో మార్చి 16న జిల్లా కలెక్టరేట్ ముందు, మార్చి 23న హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌లలో కార్మికుల వేతనాలు, పని పరిస్థితులు మెరుగుపడే అంశాలు కనిపించవని, కార్మికుల హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. ఈ ధర్నాలలో అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.లక్ష్మి, ఎస్.లావణ్య, జి.హైమావతి, రాజేశ్వరి, లక్ష్మమ్మ, గిరిజ, నాగమణి, శోభ, పోతగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



**కొండమల్లేపల్లి, మార్చి 13 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రామాయణ కవయిత్రి, భక్త శిరోమణి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగు సాహితీ వనంలో మొల్లమాంబా ఒక అరుదైన కుసుమమని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించి తన ప్రతిభతో మొల్ల రామాయణం రచించి చిరస్థాయిగా నిలిచిపోయారని ఆమె పట్టుదల సాహిత్య సేవ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. కుమ్మరి కుల బాంధవులందరూ ఆమె ఆశయాలను స్మరించుకుంటూ సామాజికంగా విద్యాపరంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు తోటపల్లి కిరణ్, మాదుగుల యాదగిరి, బొడ్డుపల్లి ఎల్లయ్య, నీలకంఠం రాములు, ఏరుకొండ రాము, బొడ్డుపల్లి మల్లయ్య, తోటపల్లి వెంకటయ్య, సిలివేరు శ్రీధర్, బొడ్డుపల్లి మల్లికార్జున్, నెల్లికంటి గోపి, తోటపల్లి వెంకటేష్, తోటపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి రామకృష్ణ, వెంకటాపురం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

### 8, 9 వార్డు కౌన్సిలర్లు కోల ఉదయభాను, బొల్లెద్దు ధనమ్మ



**హుజూర్ నగర్, (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని హుజూర్ నగర్ పట్టణంలోని 8, 9వ వార్డు కౌన్సిలర్లు కోలా ఉదయభాను, బొల్లెద్దు ధనమ్మ కోరారు. శుక్రవారం పట్టణంలోని గోవిందపురంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడు తుందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులుగా మారి స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. అనంతరం నూతనంగా కౌన్సిల్ గా ఎన్నికైన కౌన్సిలర్లు ఉదయభాను, ధనమ్మ లను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్, హెచ్‌ఎం గొట్టే శ్రీనివాస్ యాదవ్, చిలక బత్తిని సౌజన్య, గొట్టెముక్కుల రాములు, ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు, సైదులు, వీరస్వామి, చంద్రశేఖర్, జయరాజు, నాగలక్ష్మి పోటు ఉపేందర్ పాల్గొన్నారు.



## వికలాంగ కుటుంబానికి బియ్యం పంపిణీ

**గుండాల, మార్చి 13 (జనంసాక్షి);** గుండాల మండల కేంద్రంలోని పాలకుర్తి ఉపేందర్, వీరలక్ష్మి వికలాంగులకు ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు , మానాల ప్రణీత్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. మానాల ప్రణీత్ కుమారుడు జస్విక్ రామ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా వికలాంగ కుటుంబానికి బియ్యం పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి నరసింహ రావు, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, శ్రీశైలం ,కోడూరి శ్యామ్, ముఖేష్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కామేపల్లి,మార్చి 13 (జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని పొన్నెకల్లు 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని పొన్నెకల్లు టౌన్,లిఫ్ట్ ఫిడర్, బండిపాడు,వి ఆర్ బంజార, పుల్లూరు ఫిడర్లలో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగు తుందని ట్రాన్స్ కో ఏ ఈ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. కావున గృహ వినియోగాదార్లు వ్యవసాయ రైతులు సహకరించగలరని కోరారు. చెట్ల కొమ్మలు తొల గింపు కార్యక్రమం,లైన్ల మర మ్మతులు చేపడుతుం డటంతో విద్యుత్ సరఫరాలలో అంతరాయం కలుగుతుందన్నారు. కావున గృహ వినియోదారులు సహకరించాలని కోరారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణంలోని 25వ వార్డుకు చెందిన మహిళకు హుజూర్ నగర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం పట్టణంలోని సీతారాం నగర్ 25వ వార్డుకు చెందిన బుడిగ సావిత్రమ్మ గత 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక 25 వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. వార్డులో ఏ సమస్య వచ్చినా పేదలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, 25వ వార్డు బూత్ కమిటీ సభ్యులు యాల్లావుల వీరయ్య, ఒర్సు వెంకన్న, తోట ఉపేందర్, పిల్లి శివ శంకర్, ములకలపల్లి శ్రీను, శీలం సైదులు, కొత్తపల్లి శ్రీను, గుంజ గౌతమ్, గణపవరపు సైదులు, వెన్నం. నం ిసింహారావు, మాదాసు శశి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంలో చిక్కుకున్న 'గ్యాస్'

ఫోన్ చేస్తే రింగ్ వెళ్లకపోవడం, కాల్ కనెక్ట్ అయినా మధ్యలో కట్ కావడం, ఆన్‌లైన్ యాప్‌లు పనిచేయకపోవడం వంటి సమస్య లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు.కొందరు వినియోగదారులు నేరుగా ఏజెన్సీ, డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాలకు వెళ్లినా "సిస్టమ్ పని చేయడం లేదు" అనే సమాధానం తప్ప స్పష్టమైన పరిష్కారం లభించడం లేదని వాపోతున్నారు. వృద్ధులు, గ్రామీణ ప్రాంత ప్రజలు స్మార్ట్‌ఫోన్, యాప్ లపై పూర్తిగా ఆధారపడలేని పరిస్థితుల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా మారింది. "కనీసం బుకింగ్ నంబర్లు సక్రమంగా పని చేసేలా చూడాలి" అని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.గ్యాస్ కంపెనీలు వెంటనే సాంకేతిక లోపాలను సరిదిద్ది, ప్రత్యామ్నాయ బుకింగ్ విధానం, స్థిరమైన కాల్ సెంటర్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

**డెలివరీ ఆలస్యం అయితే:**
కేంద్రం కొత్త నిబంధనల ప్రకారం బుకింగ్ చేసిన తర్వాత సుమారు రెండున్నర రోజుల్లో సిలిండర్ డెలివరీ చేయాల్సి ఉంటుంది. డెలివరీ కాకపోతే వినియోగ దారులు ఫిర్యాదు చేయాలని ఆయిల్ కం పెనీలు సూచించాయి.డెలివరీ ఆలస్యం అయితే ఈ క్రింది నంబర్లకు పిర్యాదు చేయొచ్చు ఇండేన్ గ్యాస్ వినియోగదారులు 1800-2333-555 లేదా 77189 55555 భారత్ గ్యాస్ విని యోగదారులు 1800-22-4344 లేదా 7715012345 హిందుస్తాన్ పెట్రోలియం (హెచ్ పి )గ్యాస్ వినియోగదారులు 1800 -2333-555 లేదా 9493602222కు కాల్ చేసి పిర్యాదు చేయొచ్చు..

**ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్:**
గ్యాస్ బుకింగ్ నెంబర్ ఉన్నప్పటికీ గ్యాస్ ఇవ్వలేము ఓటీపి ఉంటేనే గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తామని స్పష్టం చేశారు. డొమెస్టిక్ సిలిండర్ ను కమర్షియల్స్ గా వాడుతున్నారు.. ఒకే నెలలో ఒక నంబర్ పై రెండు మూడు సార్లు బుకింగ్ చేస్తున్నారు. దానిని అరికట్టడానికి ఈ ఓటీపీలు సింగిల్ సిలిండర్ ఉన్నవారు 30 రోజులు, డబల్ సిలిండర్లు ఉన్నవాళ్లు 45 రోజుల తర్వాత వస్తోంది. వ్యాపార అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ను ఎప్పుడైనా బుక్ చేసుకోవచ్చు..

## నేడు పండితాపురం సంత వేలం పాట

**కామేపల్లి,మార్చి 13 (జనంసాక్షి):** నేడు పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలంపాటను నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ డి అనురాధ తో పాటు ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన వలన వాయిదా పడిన సంత వేలం పాటను శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సంత వేలంపాటలో పాల్గొన్న తలచినవారు ఎస్టీ తెగకు చెంది ఉండాలని అదే గ్రామం వారే ఉండాలని, కుల్రధ్రువీకరణ పత్రం, బ్యాంకు చెక్, వేలం పాటలో పాల్గొనేవారు 30 లక్షల ధారావత్ సొమ్ము చెల్లించి,ఐదు లక్షల సాల్వెన్సీ రుసుమును చెల్లించి సొంత వేలంపాటలో పాల్గొనాలని కోరారు. ఈ సంత వేలంపాటలో దక్కించుకున్న వారు 1/3 శాతం డబ్బులను చెల్లించవలసి ఉంటుందన్నారు.ఈ సంత ఏప్రిల్ 1వ తేది 2026 నుంచి మార్చి 2027వరకు వారి ఆధీనంలో ఉంటుందన్నారు. సంత నిర్వహణ సమయంలో ఎటు వంటి సమస్యలు తలెత్తిన కాంట్రాక్టర్ భరించాల్సి ఉంటుందన్నారు. పంచాయతీ అధికారులు నిర్ణయించిన ధరలకే రుసుమును వసూలు చేయాలని,అధనంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సంత వేలం దక్కించుకున్న వ్యక్తి డబ్బులు చెల్లించలేని ఎడల రెండవ పాటదదారుడికి అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రానున్న బడ్జెట్లో బీసీలకు న్యాయం చేయాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్టిఓ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది దశాబ్దాల కాలంగా బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే భావించడం తగదని, బీసీలు చైతన్యమైన ఫలితంగా ప్రభుత్వం బిసిలకు స్థానిక సంస్థల్లో 17% మాత్రమే రిజర్వేషన్లు కల్పించినప్పటికీ 61శాతం మున్సిపాలిటీలో విజయం సాధించిన విషయాన్ని బీసీల విజయంగా భావిస్తున్నామన్న విషయాన్ని పాలకులు గుర్తించాలని, గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన మేరకు ప్రతి బడ్జెట్లో 20000 కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా ఇంతవరకు కేటాయించలేకపోయారని, అయినప్పటికీ కనీసం ఈ బడ్జెట్ లోనయినా 50 వేల కోట్ల రూపాయలు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో బీసీలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపన బోయిన వెంకటేశ్వర్లు, పరికె భరత్, జక్కుల రమణ, ఆర్ శ్రీను ఉన్నారు.



# శిశు హృదయ సమస్యల గుర్తింపునకు ఉచిత స్క్రీనింగ్

**100 మంది చిన్నారులకు పరీక్షలు • తల్లిదండ్రులకు అవగాహన**





**ఖమ్మం (జనంసాక్షి) :** బాలల హృదయ ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్ వారి సహకారంతో యువం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఖమ్మం నగరంలోని కూరపాటి చిల్డ్రన్స్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో విజయవంతంగా జరిగింది. చిన్నారులలో పుట్టుకతో వచ్చే హృదయ సమస్యలను తొలిదశలో గుర్తించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి తల్లిదండ్రులు విశేషంగా స్పందించారు.

**చిన్నారులకు ఉచిత పరీక్షలు**

శిబిరంలో జన్యుపరమైన హృదయ లోపాలు, హృదయ స్పందనలో అసమానతలు, హృదయంలో రంధ్రాలు, శ్వాస సంబంధిత సమస్యలు, శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులను వైద్యులు పరిశీలించారు. పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగులోకి మారడం వంటి లక్షణాలను కూడా ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది పిల్లలకు ఉచిత వైద్య సలహా (కన్సల్టేషన్)తో పాటు 2డి ఎకో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేశారు.

**తల్లిదండ్రులకు అవగాహన**

శిబిరం సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ పుట్టుకతో వచ్చే హృదయ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని తెలిపారు. చిన్నారుల్లో తరచూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, తినేటప్పుడు అలసట, తక్కువ బరువు, తరచూ జలుబు లేదా ఛాతి ఇన్ఫెక్షన్లు వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని తల్లిదండ్రులకు సూచించారు.

**నిపుణుల సేవలు**

ఈ శిబిరంలో సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ ప్రకాష్ రావు పాటిల్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, ఇవ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తో పాటు డాక్టర్ బ్రహ్మకుమార్, డాక్టర్ సాధన్ సిద్ధార్థ, డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొని చిన్నారులను పరీక్షించి తల్లిదండ్రులకు అవసరమైన వైద్య సూచనలు అందించారు. శిబిరం విజయవంతం కావడానికి ఆసుపత్రి సిబ్బంది, వాలంటీర్లు మరియు యువం ఫౌండేషన్ సభ్యులు విశేషంగా సహకరించి నట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.






## ఘనంగా భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు



**ఖమ్మం టౌన్, మార్చి 13 (జనంసాక్షి) :** భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు శుక్రవారం బ్యాంక్ ప్రధాన కార్యాలయం గాంధీ చౌక్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్యాంక్ సీఈఓ దాసరి వేణుగోపాల్ మాట్లాడుతూ 1997లో మొదటి శాఖను ఏర్పాటు చేసి నేటికి 25 బ్రాంచ్‌లను పూర్తి చేసుకొని రాష్ట్రంలో 4వ అతి పెద్ద కో ఆపరేటివ్ బ్యాంక్‌గా భద్రాద్రి బ్యాంక్ పేరుపొందినది అని, 1000 కోట్లకు టర్న్ ఓవర్ చేరుకుంటుందని, కొన్ని వేల మంది కస్టమర్స్‌కు బ్యాంకింగ్ సేవలను అందిస్తూంది అని అన్నారు. ఇది అంతా చైర్మన్ చేతుల మీదుగా జరగటం హర్షించ దగిన విషయం అన్నారు. బ్యాంకులో సుమారు 250 మందికిపైగా ఉపాధి పొందుతున్నారని, 1996లో నాటిన చిన్న మొక్క నేడు మహా వృక్షం అయిందని పేర్కొన్నారు.చైర్మన్ చేతుల మీదుగా పురుడు పోసుకున్న ఈ బ్యాంక్ ముందుముందు మరింత అగ్రగామి బ్యాంక్‌గా వెలుగొందలని ఆశిస్తున్నాం అని తెలిపారు. కృష్ణమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రములు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఏజీఎం నాగుబండి శ్రీనివాస రావు, ఇతర శాఖ మేనేజర్లు, ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్షల వేళ భయం వద్దు




**నేటి నుంచి పది పరీక్షలు**

**గద్వాల జిల్లాలో 8,110 విద్యార్థుల హాజరు**

**భయంతో మెదడు మొద్దుబారే అవకాశం**

**విద్యార్థులందరికీ 'జనంసాక్షి' తరపున ఆల్ ది బెస్ట్**

**రాజోలి, మార్చి 13 (జనంసాక్షి) :** ఓ కార్పొరేట్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న అనిత ఈ మధ్య రోజూ తలనొప్పి అంటున్నది. పరీక్షలు గుర్తుకొస్తే అర చేతుల్లో చెమటలు పడుతున్నాయి. పుస్తకం తీసి చదువడం మొదలు పెట్టిన కొద్దిసేపటికే గజిబిజి ఆలోచనలు చుట్టుముడుతున్నాయి. ఇది ఒక్క అనిత పరిస్థితే కాదు. ఇంటర్, డిగ్రీ చదివే అనేక మంది విద్యార్థులు పరీక్షలు దగ్గర పడుతున్నకొద్దీ ఒత్తిడికి గురవుతున్నారు. ఇలా ఒత్తిడి కొనసాగితే కష్టపడి చదివింది కూడా గుర్తుకు రాదు. పరీక్షల్లో సరిగ్గా రాయలేక పోతామనే భావన వారిని మరింతగా భయపెడుతుంది. ఇది విద్యార్థి స్వయంగా సృష్టించుకునే ఒత్తిడి.

**ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం**


మీ తల్లిదండ్రులు పడుతున్న తాపత్రయాన్ని టెన్షన్, మీరు ఒత్తిడిగా భావించకుండా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఉత్సాహంతో చదివాలే కానీ భయపడి వెనుదిరగవద్దు. ప్రశాంతతను మనసులోకి ఆహ్వానించాలి. మళ్లీ దాన్ని బయటికి నెట్టి వేయకండి. పరీక్షలు విద్యార్థి దశలో భాగమే కానీ దండనగా భావించి ఆందోళనకు గురై బాధపడొద్దు. పరీక్షలను సవాలుగా స్వీకరించి విజయం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలి. పాఠ్యాంశాల క్లిష్టత, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు ఒత్తిడిని పెంచుతాయి. పరీక్షలు అనగానే చాలామంది విద్యార్థులకు భయంతో మెదడు మొద్దుబారిపోతుంది. ఈ పరిస్థితిలో చదువలేరని సైకాలజిస్టులు, విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు.

**తల్లిదండ్రుల పాత్ర కీలకం**

తల్లిదండ్రులు ర్యాంకులు, పర్సంటేజీల గురించి పదే పదే గుర్తు చేయొద్దు. ధైర్యంగా ప్రోత్సహించాలి కానీ పరుగులు పెట్టించవద్దు. చదువు అనేది శిక్షలా భావించకుండా కెరీర్‌కు తొలిమెట్టుగా పిల్లలు గ్రహించేలా ప్రవర్తించాలి. పిల్లలను గదిలోనికి నెట్టివేసి, డోర్లు మూసి బయటికి రాకుండా చదువుకోవాలని కట్టడి చేయవద్దు. మధ్య మధ్యలో తగిన విశ్రాంతిని కల్పించాలి. అంతేగాక సరదగా గడపడం ద్వారా చదువు పై ఆసక్తి పొందే అవకాశాలు ఎక్కువ. అనవసరంగా ఇతరులతో పోల్చి ఇబ్బంది పెట్టరాదు. హాయిగా నిద్ర పోనివ్వాలి. నిద్రలేమి రాత్రులు గడుపకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. వారి ప్రవర్తన వారికి వరంగా ఉండాలని కానీ శాపంగా ఉండకూడదు. ఆహార విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల ఫలితాలు, పరీక్షల పేపర్లపై చర్చించవద్దు. తల్లిదండ్రులు తమ ఆశయాలను పదే పదే గుర్తు చేస్తూ వాళ్ల లేత మనస్సును గాయపరచవద్దు. విందులు, వినోదాలు లాంటి వాతావరణాన్ని అనవసరంగా కల్పించవద్దు.

# నేటి నుంచే పదవ తరగతి పరీక్షలు

## నల్గొండ జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు




**చండూరు, మార్చి 13 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లావ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 14వ తేదీ (నేటి) నుండి ఏప్రిల్ 16 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. నల్గొండ జిల్లాలో మొత్తం 19,835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లావ్యాప్తంగా 106 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం 106 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 106 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, ముగ్గురు అదనపు డిపార్ట్‌మెంటల్ అధికారులు మరియు 1190 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

**ఒక్క నిమిషం' నిబంధనలో మార్పు**
గతంలో అమలులో ఉన్న కఠినమైన 'ఒక్క నిమిషం' నిబంధనను ఈసారి తొలగించారు. విద్యార్థుల ప్రయోజనం దృష్ట్యా దీనిని సడలించి, 5 నిమిషాల వరకు వెసులుబాటు కల్పించారు.

**విద్యార్థులు పాటించవలసిన నియమాలు**
పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థులు కచ్చితంగా క్రింది నిబంధనలను పాటించాలని అధికారులు సూచించారు.సమయం: విద్యార్థులను ఉదయం 9:35 గంటల వరకు మాత్రమే కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం 8:30 గంటల నుండే కేంద్రానికి చేరుకోవచ్చు.

**అనుమతించే వస్తువులు:**
హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్, రబ్బరు, షార్ప్‌నర్ మరియు జామెట్రీ పరికరాలను మాత్రమే అనుమతిస్తారు.

**నిషేధిత వస్తువులు:**
సెల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి తీసుకురాకూడదు.మెయిన్ జవాబు పత్రంపై హాల్ టికెట్ నంబర్, పేరు లేదా సంతకం వంటి వ్యక్తిగత గుర్తులు ఏవీ రాయకూడదు. పరీక్ష సమయం ముగిసే వరకు ఎవరూ బయటకు వెళ్లడానికి వీల్లేదు.

**డీఈవో బిక్షపతి సందేశం**



ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన కోరారు. పరీక్షా కేంద్రానికి కనీసం అరగంట ముందే చేరుకోవాలని ఆయన హితవు పలికారు.

## నేటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**నేరేడుచర్ల, మార్చి 13(జనంసాక్షి)**
నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా 10 వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనిలో భాగంగా నేరేడుచర్ల,పాలకవీడు మండలాలకు చెందిన 676 మంది రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థినీ విద్యార్థులు నేరేడుచర్ల మండల కేంద్రంలోని 4 పరీక్ష కేంద్రాలలో పరీక్షకు హాజరు కానున్నారు. శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 160 మంది, ప్రగతి విద్యాలయం నందు 180 మంది, శ్రీ చైతన్య స్కూల్ నందు 146 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 190 మంది పరీక్షకి హాజరవ్వనున్నారు. పరీక్ష సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు జరగనుండగా ,విద్యార్థులు పరీక్ష సమయానికంటే ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మాల్ ప్రాక్టీస్ కి ఎటువంటి అవకాశం లేకుండా, పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి మాలోతు. బాలునాయక్ తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**రామన్నపేట, మార్చి 13 (జనంసాక్షి) :**
రామన్నపేట పట్టణ కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు గాదె నరసింహ కుటుంబానికి సర్పంచ్ గరిక సత్యనారాయణ గ్రామపంచాయతీ నిధుల నుండి రూ.33 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నరసింహ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటె రమేష్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, వార్డు సభ్యులు, నాయకులు ఎండి అక్రమ్, జాడ సంతోష్, కొమ్ము శేఖర్, మోటె మహేష్, కొమ్ము రామస్వామి, అన్వర్, నకిరేకంటి సుదర్శన్, గొరిగె శేఖర్, బండ లింగస్వామి, రాపోలు ఉపేందర్, ఊట్కూరు శీను, గ్రామపంచాయతీ సిబ్బంది రాజ్ కుమార్, నకిరేకంటి రాము, గాదె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





## హాలియాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం

**హాలియా, మార్చి 13 జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళికలో భాగంగా హాలియా పురపాలక సంఘ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేశారు. పట్టణంలోని 7వ వార్డులో మురికి కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను యంత్ర సహాయంతో తొలగించి వెంటనే పురపాలక వాహనాల ద్వారా తరలించారు. అలాగే పేరూరు మైనర్ కాలువ వెంబడి ఉన్న చెత్తను కూడా తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమాన్ని పురపాలక సంఘాధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి పర్యవేక్షించారు. అనంతరం 8, 9వ వార్డుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తాగునీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పురపాలక సిబ్బందితో ట్యాంకులను శుభ్రపరిచి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ పారిశుద్ధ్యాన్ని కాపాడటంలో ప్రజలు కూడా తమవంతు బాధ్యతగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యుడు చెరుపల్లి ముత్యాలు, మజహార్ మొయినుద్దీన్, పట్టణ ప్రముఖులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## రైతన్న నీటి గోస

**వలిగొండ, మార్చి 13(జనంసాక్షి)**
మండలంలో తుర్కపల్లి గ్రామం చెందిన తుమ్మల ఆగిరెడ్డి నాలుగు ఎకరాల వరి పంట నీరు అందక ఎండిపోయింది .రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పంట పెట్టుబడి120,000, రెక్కల కష్టం అంతా వృధా అయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొలాన్ని పశువులు, గొర్రెల మందలు మేస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని రైతన్నలు ఆదుకోవాలని కోరుతున్నారు.





## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మెడికల్ క్యాంపు

**గరిడేపల్లి, మార్చి 13 (జనంసాక్షి):**
గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆర్‌బిఎస్‌కేటీం ఆధ్వర్యంలో కేజీబీవీ నందు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంపు ను ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ శుక్రవారం విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా వారికి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. రేపటి నుంచి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందున పదవ తరగతి విద్యార్థినిలకు 14416 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరీక్షల గురించి భయపడకుండా విద్యార్థులు మానసికంగా కృంగిపోకుండా ధైర్యంతో పరీక్షలు రాయాలన్నారు. ఎవరికైనా భయము ఆందోళన అనిపిస్తే 14416కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఛత్రు నాయక్, ఆర్ బి ఎస్ కే టీం డాక్టర్లు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ ధర్మతేజ సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఎస్ ఓ శైలజ, ఫార్మసిస్ట్ నాగరాజు, ఏఎన్ఎం వరలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అనుముల మండలానికి నూతన తహసీల్దార్‌గా బి. చంద్రరావు బాధ్యతలు



**హాలియా, మార్చి 13 జనంసాక్షి:** నల్గొండ జిల్లా అనుముల మండలానికి నూతన తహసీల్దార్‌గా బి. చంద్రరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను స్వాగతించారు. మండలంలో భూసంబంధిత సమస్యల పరిష్కారం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రజలు కార్యాలయానికి వచ్చే పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హుజూర్ నగర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సహకారంతో 25 వ వార్డునీ ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రగతి ప్రణాళికలో బాగంగా 25వ వార్డులో ఉన్నటువంటి చెత్తను తొలగిస్తూ, మురికి కాలువలని శుభ్రపరచడం జరిగిందన్నారు. డ్రై డే కార్యక్రమాన్నీ నిర్వహిస్తూ ప్రతి ఇంటిలో దోమల నివారణకి తీసుకోవాల్సిన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మూడోవ వార్డ్ కౌన్సిలర్ సులువా నాగలక్ష్మి చంద్రశేఖర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, జవాన్ శేఖర్ రెడ్డి, బిఎల్ఓ సహేర బేగం, అంగన్వాడి టీచర్ నజీమ బేగం, 25వ వార్డు బూత్ కమిటీ సభ్యులు యాల్లావుల వీరయ్య, కాషాయ్య, ఓర్స్ వెంకన్న, తోట ఉపేందర్, పిల్లి శివ శంకర్, ములకలపల్లి శ్రీను, సైదులు, కొత్తపల్లి శ్రీను, గుంజ గౌతమ్, గణపవరపు సైదులు, వెన్నం నరసింహారావు, మాదాసు శశి తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే మా లక్ష్యం



స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు రాష్ట్ర తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కలిసి పర్యటించిన ఆయన సుమారు 12.48 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.

**అభివృద్ధి పనుల హోరులో కాంగ్రెస్ ప్రభుత్వం జోరు**

మండల వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మంత్రి పలు బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. జాస్తిపల్లి నుంచి కెప్టెన్ బంజర వరకు రూ. 3.15 కోట్లతో చేపట్టే పనులతో పాటు, లాల్యతండ నుంచి జగన్నాథ తండ వరకు రూ.3.33 కోట్లు, ఊటుకూరులో ముత్యాలంపాడు గుడి నుంచి శ్మశాన వాటిక వరకు రూ. 1.80 కోట్లు, తాళ్ళగూడెం పరిధిలో టేకులతండ, పింజరమడుగు మీదుగా డోర్నకల్ రోడ్డు వరకు రూ. 4.20 కోట్లతో నిర్మించనున్న రహదారులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి ఘనస్వాగతం పలికారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం వెత్తారు**

ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించిన అనంతరం మంత్రి సభలో మాట్లాడారు. గత పాలకుల పదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను ఊరించి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను అవహేళన చేసిన వారు,తాము అధికారంలో ఉండి కనీసం ఇళ్లు పూర్తి చేయలేకపోయారని ధ్వజమెత్తారు.

**ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం**

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయని, మార్చి చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తామని ప్రకటించారు.వచ్చే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని,అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు.

**ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష**

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. ముఖ్యంగా పేదింటి మహిళల కష్టాలను గుర్తించి సన్న బియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డుల జారీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఊటుకూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను వర్షాకాలం లోపే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు,స్థానిక ఎమ్మెల్యే కోరిన మరిన్ని రహదారి పనులను ఏప్రిల్‌లో మంజూరు చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు.



## ప్రమాద బాధితుడికి టి.ఆర్ ఫౌండేషన్ అండ

## రూ. 15,000 ఆర్థిక సాయం

**మానవత్వం చాటుకున్న ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్రామ్ రెడ్డి**

**చండూరు, మార్చి 13 (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు గాయపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబానికి టి.ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. చండూర్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన బోయపల్లి మహేష్ కొద్దిరోజుల క్రితం బైక్ ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో కాలు విరిగి ఆపరేషన్ కావడంతో ప్రస్తుతం మహేష్ ఇంటి వద్దే ఉంటూ చికిత్స పొందుతున్నారు.

ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన గునగంటి లింగస్వామి ఫోన్ ద్వారా టి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్రామ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన చైర్మన్, ఫౌండేషన్ సభ్యుడు హరీష్ పెసర్లను బాధితుడి వద్దకు పంపించారు. కుటుంబ పోషణ మరియు ఇంటి ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ తరఫున రూ. 15,000/- ఆర్థిక సహాయాన్ని బాధితుడికి అందజేశారు. ఆపదలో ఉన్న తమను ఆదుకున్నందుకు మహేష్ కుటుంబ సభ్యులు ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్రామ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పర్వతం మహేష్, ఫౌండేషన్ సభ్యులు గిరి శివ, సిలివేరు మహేష్, చెడుబుద్ధి వెంకన్న, మంగలపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను బడిలో చేర్పించాలి

## దేవరకొండ మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్, సీనియర్ సివిల్ జడ్జ్ కే అనిత



**నాంపల్లి , మార్చి 13 (జనంసాక్షి)** పిల్లలతో పని చేయించడం చట్టరీత్యా నేరమని,బాల కార్మికులను బడిలో చేర్పించాలని దేవరకొండ మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్ , సీనియర్ సివిల్ జడ్జ్ కే అనిత తెలిపారు. జిల్లా జడ్జి, చైర్మన్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఎం నాగరాజు ఆదేశాలు మేరకు శుక్రవారం నాంపల్లి మండలం లోని పసునూరు గ్రామంలో ఎల్ వీ ఎం, ఎల్ ఎన్ ఎస్ ఇటుక బట్టీలలో, దేవత్ పల్లి గ్రామంలోని ఇటుక బట్టీలను రెవెన్యూ, లేబర్, ఎడ్యుకేషనల్,సి డబ్ల్యు సి, పోలీస్ శాఖల అధికారులతో కలిసి వారు తనిఖీ చేశారు. ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ కు చెందిన బాల కార్మికుల వారి తల్లిదండ్రులతో ఇటుక బట్టి యజమానులకు తగు సూచనలు ఇచ్చి బాల కార్మికులను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్ పర్సన్ ఆదేశానుసారం అధికారులు ఇటుక బట్టీలో ఉన్న బాల కార్మికులను వారి గ్రామాలలో ఉన్న పాఠశాలలో అడ్మిషన్లు ఇచ్చి బడిలో చేర్పించారు.




## 36 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

**జనంసాక్షి, మిర్యాలగూడ :**

మిర్యాలగూడ పట్టణంలోరెస్టారెంట్ లు హోటల్లలో సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించి గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న గ్యాస్ సిలిండర్ లను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని మంజీరా బార్ అండ్ రెస్టారెంట్, హోటల్స్, క్రీ పాయింట్‌ల పై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సుమారు 36 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. అక్రమంగా సిలిండర్లు వినియోగిస్తున్న నిర్వాహకులపై 6ఏ కేసులు నమోదుచేసినట్టు తెలిపారు.



## హుండీ లెక్కింపు

**వలిగొండ, మార్చి 13 (జనంసాక్షి):** మండలంలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం లెక్కించారు. 148 రోజులకు గాను మొత్తం రూ 15,92,030 లు నగదు సమకూర్చినట్లు కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్నే కంటి కళమ్మ యాదయ్య, వేణుగోపాల స్వామి దేవాలయం కార్యనిర్వాహణ అధికారి వెంకటేశం, మాజీ చైర్మన్ కొమ్ము రెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 5 వేలకు పైగా పేద ముస్లిం కుటుంబాలు

**ప్రతి మండలానికి కేవలం 80 గిఫ్టులే ఇస్తున్న తహసీల్దార్లు**

**ఒక్క కాశీ తండాలోనే 100 కుటుంబాలు**

**80 ఎలా సరిపోతాయంటున్న మత పెద్దలు**

**ప్రభుత్వం స్పందించి అందరికీ అందేలా చూడాలని**

**'మజీద్ ఏ నూర్' అధ్యక్షుడు ఎండి జాన్ విజ్ఞప్తి**




**తుంగతుర్తి మార్చి 13 (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసంలో పేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రంజాన్ తోఫా గిఫ్టుల పథకం తుంగతుర్తి నియోజకవర్గంలో అబాసు పాలు అవుతుంది, నియోజకవర్గంలోని తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల, నాగారం, అర్వపల్లి, తిరుమల గిరి, అడ్డగూడూరు, మోత్కూరు, శాలిగౌరారం మండలాలకు సంబంధించి పేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం 750 రంజాన్ తోఫా గిఫ్టులు పంపిణీ చేశారు, రంజాన్ గిఫ్టులు వచ్చిన 750 గిఫ్టులలో ప్రతి మండలానికి 80 చొప్పున ఆయా మండలాల తాసిల్దారులు మత పెద్దలు కార్యాలయానికి వచ్చి గిఫ్టులు తీసుకుపోవాలిందిగా కోరుతున్నారు, ప్రతి మండలంలో ఆరు నుండి ఏడు మసీదులు ఉన్నాయి, అంతేకాక ప్రతి మండలంలో పేద ముస్లిం కుటుంబాలు 600 పైగా ఉన్నాయి, తీసుకువెళ్లిన రంజాన్ తోఫాలు ఎలా పంపిణీ చేయాలో అర్థం కాక ముస్లిం మత పెద్దలు తల పట్టుకుని కూర్చున్నారు, మా మండలంలో ఎక్కువ మొత్తంలో పేద ముస్లింలు ఉన్నారని తమకు ఎక్కువగా రంజాన్ తోఫాలు ఇవ్వాలంటూ సంబంధిత తాసిల్దారులతో ముస్లిం పెద్దలు కోరుతున్నారు, నియోజకవర్గానికి వచ్చినవే 750 రంజాన్ తోఫాలని వాటిని తొమ్మిది మండలాలకు విభజించి ప్రతి మండలానికి 80 చొప్పున పంపిణీ చేస్తున్నామని ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని సంబంధిత మండలాల తాసిల్దారులు చెప్తున్నారు, దీంతో రంజాన్ తోఫా గిఫ్ట్ ల పంపిణీ విషయంలో ముస్లింల మధ్య గొడవలు జరుగుతున్నాయి, మండలానికి 80 రంజాన్ తోఫా గిఫ్టులు తీసుకెళ్లి ఏ విధంగా పంపిణీ చేయాలో అర్థం కావడం లేదని అధికారులు వచ్చి లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయాలని ముస్లింలు కోరుతున్నారు, ఈ విషయంపై ముస్లిం మత పెద్దలు తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు స్పందించి రంజాన్ తోఫా గిఫ్టులు ప్రతి పేద ముస్లింలకు అందరికీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేద ముస్లింలు కోరుతున్నారు.

**ఎండి జాన్, అధ్యక్షులు తుంగతుర్తి (మజీద్ ఏ నూర్)**



తుంగతుర్తి మండలంలో ని వివిధ గ్రామాల్లో 600 పైగా పేద ముస్లింల కుటుంబాలు ఉన్నాయి, ఒక్క కాశీ తండా లోనే వందకు పైగా ముస్లిం కుటుంబాలు ఉన్నాయి, కానీ సంబంధిత తహసిల్దార్ కేవలం 80 రంజాన్ తోఫా గిఫ్టులు ఇస్తున్నామని చెప్తున్నారు, వీటిని తీసుకెళ్లి ఎలా పంపిణీ చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది, ఇప్పటికైనా రంజాన్ తోఫా గిఫ్టులు అందరికీ ఇచ్చే విధంగా పంపిణీ చేయాలి.

## గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్ నరేష్..





మణుగూరు,మార్చి 13 (జనంసాక్షి): గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం ఇతర సౌకర్యాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మణుగూరు మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ అన్నారు. శుక్రవారం మణుగూరు మండలం రాజీవ్ గాంధీ నగర్ లోని జ్యోతి రావు పూలే బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం రేషన్ స్టోర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తయారు చేసిన ఆహార పదార్థాలను రుచి చూసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులు లోపల నుంచి బయటకు, బయట నుంచి లోపలకి వచ్చే సమయంలో మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.బయట వ్యక్తులను లోపలి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఆదివారం లేదా సెలవు దినాలలో నిర్దేశిత సమయంలో మాత్రమే అనుమతించాలని చెప్పారు.. తనిఖీలో డి టి రామారావు, ఆర్ ఐ గోపి, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళా గర్భిణి మృతి

- మౌలిక వసతులు కల్పనలో ఐటీడీఏ విఫలం
- సిపిఐ సారపాక పట్టణ కార్యదర్శి పేరాల శ్రీనివాసరావు



బూర్గంపహాడ్ మార్చి 13 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మేజర్ గ్రామపంచాయతీ సారపాక లోని శ్రీరాంపురం ఎస్టి కాలనీ లో ఆదివాసి గిరిజన మహిళ కోర్స జ్యోతి (24) ఆరు నెలల గర్భిణీ మహిళా మృతి చెందింది. ఈ విషయం తెలిసిన వెంటనే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సారపాక పట్టణ కార్యదర్శి పేరాల శ్రీనివాసరావు వారి స్వగృహానికి వెళ్లి మృతురాలికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. ఆదివాసీలు 25 సంవత్సరాలుగా అడవిలోనే చీకటిలో కరెంటు లేక మగ్గుతున్నారని, దోమ కాటుకు బలై కొందరు మృతి చెందారని, ప్రభుత్వం కనీసం ఆశ వర్కర్ ను, అంగన్వాడి సెంటర్ ను గాని ఏర్పాటు చేయకపోవడంచాలా దురదృష్టకరమన్నారు. కూతవేటు దూరంలో ఉన్న ఐ టి డి ఏ కి గిరిజనలంటే ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని, ఐటీడీఏ ఉన్నదే గిరిజనుల కోసమని చెప్పుకుంటూ కనీసం మౌలిక వస్తువులు కల్పించకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. గతంలో కూడా వీరి పుణ్యమా అంటూ ప్రతి సంవత్సరం చాలామంది గిరిజనులు చనిపోతున్నారని, గిరిజనులకు మౌలిక వసతులు కల్పించడంలో ఐటీడీఏ పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ పార్టీ భావిస్తుందన్నారు. వెంటనే మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకొని వారి గ్రామానికి కరెంటు, ఆశా వర్కర్, అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేశారు. తక్షణమే గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కల్వలపాలెం గ్రామస్థులు

**గుండెపోటుతో మరణించిన అనంతలక్ష్మి కుటుంబానికి రూ. 33,000 ఆర్థిక సాయం**

**అండగా నిలిచిన మాజీ ఎంపీపీ సలహాదారు పోకల రాజు, గ్రామ ప్రముఖులు**



మాడుగులపల్లి, మార్చి 13 (జనంసాక్షి): మండలంలోని కల్వల పాలెం గ్రామంలో మానవత్వం పరిమళించింది. గ్రామానికి చెందిన పన్నీరు అనంతలక్ష్మి ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందడంతో, ఆ నిరుపేద కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన కల్వలపాలెం గ్రామ ప్రజలు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు సేకరించారు.గ్రామస్థులందరి సహకారంతో సేకరించిన 33,000 రూపాయల నగదును బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ, ఒక నిరుపేద కుటుంబం ఆపదలో ఉన్నప్పుడు గ్రామమంతా ఏకమై అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కేసాని పూర్ణయ్య, వార్డు మెంబర్లు నాంపల్లి జగన్, నాంపల్లి గిరి, పోసుగోటి మోహన్ రావు పాల్గొన్నారు.అలాగే ఈ సేవా కార్యక్రమంలో కేసాని సాగర్, చిట్యాల అబ్రహం, నల్ల బోతు సైదులు, చిట్యాల ఏసోబు, చిట్యాల మార్కయ్య, గడ్డమీది శ్రీకాంత్, వీరబోయిన శివ, చింతకాయల సైదులు, చిట్యాల శ్రీను గ్రామస్తులు పాల్గొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### నాంపల్లి లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిఈవో బిక్షపతి

నాంపల్లి ,మార్చి 13 (జనంసాక్షి) రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాబోతున్న సందర్భంగా నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి నాంపల్లి మండల కేంద్రంలో పదోవ తరగతి పరీక్షలు నిర్వహించే జిల్లా పరిషత్ హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిఈవో బి బిక్షపతి మాట్లాడుతూ పరీక్ష రాసే ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థులు పరీక్ష రాయడానికి ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి అని,పరీక్ష నిర్వహణలో అలాంటి మాస్ కాపీయింగ్ కి ఆస్కారం లేకుండా,నిబద్ధతతో పరీక్షలు నిర్వహించలన్నారు.

## పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం రేపటికి వాయిదా



కామేపల్లి,మార్చి 13 (జనంసాక్షి): కామేపల్లి మండల పరిధిలోని కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీలోని పండితాపురంలో గల శ్రీ కృష్ణప్రసాద్ పశువుల సంత బహిరంగ వేలం పాట వాయిదా పడింది. అనంతరం శుక్రవారం నిర్వహించాల్సి ఉండగా వేలంపాట.శనివారం నికీ వాయిదా వేస్తున్నట్టు మండల అధికారులు తెలిపారు కామేపల్లి మండలంలో ఇందిరమ్మ గృహ ప్రవేశం అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలకు సుడిగాలి పర్యటన శ్రీకారం చుట్టి ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి. పర్యటన నేపథ్యంలో సంత వేలానికి పోలీస్ బందోబస్తు ఇవ్వలేం అని,కామేపల్లి ఎస్సై పి శ్రీకాంత్ తెలపడంతో మండల అధికారులు శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట వాయిదా వేయాల్సిందిగా వారు తెలపడంతో.వేలం నిర్వాహకులు గ్రామ సర్పంచ్ అనురాధ. ఉప సర్పంచ్ మల్లికార్జునరావు పంచాయతీ సెక్రటరీ శంకర్ లకు నోటీసులు ఇవ్వడంతో వేలం శనివారానికి వాయిదా వేశారు.కాగా వేలంలో పాల్గొనేందుకు ఐదుగురు పోటీలో ఉన్నారు.వారి ధారావత్ సొమ్ము తిరిగి రూ.30 లక్షలు ఇవ్వడం జరిగింది. శనివారం జరగబోయే సంత వేలంలో పాల్గొనే వారు ఉంటే ప్రభుత్వానికి సంత వేలం పాటకు ధరావత్ సొమ్ము కట్టి పాల్గొనవచ్చని నిర్వాహకులు కామేపల్లి ఎంపీడీవో రవీందర్.ఎంపీ ఓ శాస్త్రి.సర్పంచ్ అనురాధ ఉప సర్పంచ్ మల్లికార్జున రావు సెక్రటరీ శంకర్ తెలిపారు.వివిధ గ్రామ పంచాయతీ సెక్రటరీలు నెహ్రూ. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం,భూ నిర్వాసితులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి



కామేపల్లి,మార్చి 13 (జనంసాక్షి): సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు నిర్మాణం కోసం భూ సేకరణ లో ప్రస్తుత మార్కెట్ ధరలు పరిగణనలోకి తీసుకుని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం అందించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం,భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దుగ్గి కృష్ణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టి కి రైతుల సమస్యలను తెలియజేశారు.2019 లోనే అవార్డు చేసిన ప్రభుత్వం నేటికీ రైతులకు పరిహారం అందించకుండా మరోవైపు ధరణి, భూ భారతి పోర్టల్ నుంచి రైతులు పేర్లు తొలిగించి రైతు బంధు,రైతు భరోసా కూడా పొందకుండా చేశారని తెలిపారు. బ్యాంకు రుణాలు మంజూరు కావడం లేదని,పంట విక్రయం చేయుటకు కూడా ఇబ్బందులు పడుతున్నారని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరలు పరిగణనలోకి తీసుకుని పరిహారం అందించాలని కోరారు.జాస్తిపల్లి రెవెన్యూ లో సర్వే నెంబర్ 151 లో 90 సంవత్సరాల పైగా రైతులు స్వాధీనం లో ఉన్న జమిందారు సాజితబేగం భూములు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అదనపు కలెక్టర్ ద్వారా సమస్య పరిశీలన చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు షరీఫ్, వీరభద్రం, బాదావత్ శ్రీను,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై బిజెపి ధర్నా



వలిగొండ, మార్చి 13(జనంసాక్షి) భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచంద్రు యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం మండల కేంద్రంలో ధర్నా ,సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏ ఈ కి రైతు సమస్యల పైన మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రైతులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల విద్యుత్తును అందించాలని, ఎలాంటి కోతలు లేకుండా లో వోల్టేజ్ సమస్య లు లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని ఈ వేసవికాలంలో రైతు పంటలు ఎండకుండా రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా డిమాండ్ చేసింది. లేని యెడల మండలంలోని అన్ని సబ్ స్టేషన్ ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, సి.ఎన్.రెడ్డి, జిల్లా నాయకులు బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, రాములు, పుల్లయ్య, అంజయ్య, ఆనంద్, మండల పదాధికారులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఏలో ప్రతిభ చాటిన భవ్యస్

## సత్కరించిన ఆకుల గాంధీ తదితర ప్రముఖులు

**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)**
ఖమ్మం నగరంలోని 17వ డివిజన్ శ్రీనివాస నగర్ వాస్తవ్యులు, మున్నూరుకాపు సంఘం ప్రముఖులు కూరాకుల మోహన్-లలిత దంపతుల కుమారుడు భవ్యస్ చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) పరీక్షలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా ఆయన్ను గురువారం సాయంత్రం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,సంఘం ప్రముఖులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆశీస్సులు అందజేశారు. భవ్యస్ గత నెల (ఫిబ్రవరి) 11వతేదీన ప్రకటించిన కాస్ట్ మేనేజ్మెంట్ అకౌంటెంట్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 25వ ర్యాంక్,మార్చి 8వతేదీన విడుదలైన సీఏ (చార్టెడ్ అకౌంటెంట్- సీఏ ఇంటర్ ) పరీక్షల్లో ఆలిండియా 39వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, సంఘం



17వ డివిజన్ గౌరవాధ్యక్షులు ఆకుతోట రాజశేఖర్, అధ్యక్షులు పగడాల మోహన్ రావు, కార్యదర్శి ముత్యం కొండల్ రావు, ఉపాధ్యక్షులు పద్మం వెంకటేశ్వర్లు, కోశాధికారి వాసంశెట్టి రామారావు, దూదిపాల కోటేశ్వరరావు, సంఘం యువజన విభాగం అధ్యక్షుడు గడీల మధు, సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపీ,ఆకుతోట ఉపేందర్, సుంకరి పుల్లారావు,కమటం అప్పారావు, కానూరి కిరణ్ కుమార్,మదూరి శోభన్, బచ్చు నాగేందర్,ఆకుతోట రాము, పగడాల శ్రావణ్ కుమార్, కూరాకుల చిన్న సైదయ్య, పంచాది రంగారావు, కూరాకుల సైదయ్య (ఏస్ఐ), మంకెనపల్లి రాము, పాలెం రాజేష్,ఆకుల సురేష్,శ్రీకాంత్ తదితరులు భవ్యస్,ఆయన తల్లి దండ్రులు మోహన్-లలిత లను శాలువాలతో సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో కఠినమైన పరీక్షల్లో ఒకటైన సీఏలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపిన భవ్యస్ జీవితంలో ఉన్నతంగా ఎదిగాలని, తల్లిదండ్రులకు, పుట్టినగడ్డ గౌరవాన్ని మరింత పెంచాలని ఆకాంక్షించారు. భవ్యస్‌కు ఆకుల గాంధీ జ్ఞాపికను ప్రదానం చేసి ఆశీర్వదించారు.

# పరిశుభ్రతే ప్రధానం

- ముున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా తనను నేరుగా సంప్రదించండి
- ఇల్లందలపాడులో పారిశుద్ధ కార్యక్రమం
- పరవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

**మధిర, మార్చి 13 (జనంసాక్షి):**
మధిర మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యంపై అధికారులు ప్రేత్యేక ద్రుష్టి సారించి శాశ్వత పరిస్కారం చూపాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతికి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధిర మున్సిపాలిటీ ఇల్లందరపాడులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి చైర్మన్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరిశీలించారు.మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇల్లందులపాడు వ్యాప్తంగా ఉన్న కాల్వలను శానిటేషన్ సిబ్బంది శుభ్రపరిచారు.అదే విధంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ, పరిశుభ్రతే ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా కాల్వలను శుభ్రం చేయించడం ద్వారా దోమల బెడద తప్పుతుందని చెప్పారు.మున్సిపాలిటీ వ్యాప్తంగా మధిరశుధ్య కార్యక్రమాలు అనునిత్యం నిర్వహిస్తూ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని,ఇందుకు అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు.మధిర మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా ప్రజలు తనను నేరుగా సంప్రదించాలని,ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,సామినేని రామనాథం,వాసిరెడ్డి నాగేశ్వరావు,కోట డేవిడ్, తాళ్లూరి రాధా కుమార్, బోడెపుడి గోపి,నండ్రు శ్రీనివాసరావు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుంటుపల్లి భౌతికకాయానికి తాటి నివాళులు

**బూర్గంపహాడ్ మార్చి 13 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక కు చెందిన గుంటుపల్లి హరీష్ గురువారం రాత్రి గుండెపోటు తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వారావు పేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆయన నివాసానికి వెళ్లి గుంటుపల్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. గుంటుపల్లి భౌతికకాయానికి స్థానికంగా ఉన్న ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, కొనకంచి శ్రీను, గోనె దారుగ, పోటు రంగారావు, రామకృష్ణ, మారం వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి, సురేష్, తిరుమలేష్, బత్తిని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య నిర్వహణ పరిసరాల పరిశుభ్రత లో ప్రజలు భాగస్వాములు కావాలి

## మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్

**కల్లూరు మార్చి 13 (జనంసాక్షి):**
ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం లక్ష్యంగా పరిసరాల పరిశుభ్రత పారిశుధ్య నిర్వహణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల్లో భాగంగా శుక్రవారం నోడల్ స్పెషల్ ఆఫీసర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిశంకర్, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గ రెడ్డి,తో కలిసి కల్లూరు లోని పలు వార్డులలో విస్తృతగా పర్యటించారు.ఈ సందర్భంగా.డ్రైనేజీ కాలువలు, అంతర్గత రహదారులు, పరిసరాల పరిశుభ్రత వంటి పనులను పరిశీలించారు. మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ఆధ్వర్యంలో మురుగునీటి కాలువలలో పేరుకుపోయిన పూడికలు రహదారుల వెంట ఉన్న కంప చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించడం ,పరిసరాలు పరిశుభ్రం చేయటం వంటి పనులు చేపట్టటంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చైర్మన్ మోహన్ నాయక్ తెలిపారు



.త్రాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యంపై శాశ్వత పరిష్కారాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. “పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మోడల్ మున్సిపాలిటీగా కల్లూరును తీర్చిదిద్దుతాముఅని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు, వార్డు ఆఫీసర్లు సిబ్బంది, సమన్వయంగా వ్యవహరిస్తూ మున్సిపాలిటీ కార్మికులు చేత గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చైర్మన్ మోహన్ నాయక్ తెలిపారు మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలు తమకు ఎలాంటి సమస్యలు ఉన్న తనను నేరుగా కలవవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు , ఏఈ సురేష్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలడుగు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

## ముఖ్యఅతిథిగా గ్రామ ఉపసర్పంచ్ ఓర్సు సుజాత

**వైరా జనంసాక్షి**
వైరామండల పరిధిలోని పాలడుగు ప్రాథమిక పాఠశాల నుండి విద్య ముగించుకొని ఉన్నత పాఠశాలకు వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ శు క్రవారం తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు సమక్షంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ఉపసర్పంచ్ ఓర్సు సుజాత, కార్యదర్శి వేము కిరణ్ కుమార్ హాజరై వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఐదేళ్లపాటు పాఠశాలలో గడిపిన అనుభవాలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు.అనంతరం ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు



మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యలో రాణించాలని దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు తమ పాఠశాల ఉపాధ్యాయులకు, పాఠశాలకు ధన్యవాదాలు తెలిపి ఉన్నత స్థానాలకు చేరుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం విద్యార్థులు అందరితో కలిసి ఉపాధ్యాయులు ఆత్మీయ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కారు మంచి దయాకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రంజాన్ బహుమతులను అందజేసిన తాసిల్దార్ వీరభద్ర నాయక్

**పెనుబల్లి, మార్చి 13(జనం సాక్షి )**
పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలోని మజీద్ లో శు క్రవారనీ రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ బహుమతులను పేద ముస్లిం కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మండలం లోని 150 మంది పేద ముస్లింలకు తహసీల్దార్ వీరభద్ర నాయక్ చేతులు మీదుగా అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెంచిన ఆస్తి పన్ను వెంటనే తగ్గించాలి-వై విక్రమ్

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం నగరంలో 2013 సంవత్సరం కి ముందు కట్టిన ఇళ్లు మరియు బిల్డింగ్స్ పై ఆస్తి పన్ను పెంచడం తో పాటు ప్రయివేటు సంస్థకు ఇచ్చి అడ్డగోలుగా ఆస్తి పన్ను వసూలు చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని, వడ్డీ పేరుతో అపరాధ రుసుం వేయడం రద్దు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో ఈఈ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ప్రభుత్వ జనీ ప్రకారం 2013 సంవత్సరం లోపు కట్టిన ఇళ్లు మరియు బిల్డింగ్స్, అపార్ట్మెంట్ పై పాత స్లాబ్ ప్రకారం పన్ను వసూలు చేయాలని ఉనీ వున్నప్పటి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు ఆస్తి పన్ను భారీగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు అని ఆరోపించారు. గతంలో కేవలం నివాసం లోపల స్లాట్ ప్రకారం పన్ను వసూలు చేశారు అని, కానీ ఇప్పుడు మాత్రం ఇంటి మొత్తం స్లాబ్ ప్రకారం లెక్కలు వేయడంతో పాటు , పార్కింగ్ స్థలం, అండర్ గ్రౌండ్ స్థలం కి సైతం ఆస్తి పన్ను భారీగా వసూలు చేస్తున్నారు అని విమర్శించారు. సగటు మానవుడు నగరంలో జీవితం కొనసాగేలా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నుల బిల్లు చూసి పేద, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు భారీగా వస్తున్న బిల్లుపై వడ్డీ పేరుతో మరింతగా ఆర్థిక భారాలు వేయడం ఏమాత్రం సమర్థనీయం కాదు అని తెలిపారు. జిల్లా మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకుని ఆస్తి పన్నులు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. వెంటనే ఆస్తి పన్ను వసూళ్లు పై కమిషనర్ కలుగజేసుకొని స్లాట్ సిస్టమ్ మార్చి ప్రజలపై భారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓం జాబ్బర్, ాజ మీరా సాహిబ్, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, నగర నాయకులు బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, అఊ భద్రం, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఆదివాసీ యూత్‌కు సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ వాలీబాల్ చేయూత

**ఖమ్మం, (జనంసాక్షి) :**
జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామ పరిధిలోని మారుమూల ఆదివాసీ గ్రామమైన వీరభద్రపురంలో శుక్రవారం ఆదివాసీ యువత కోరిక మేరకు దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వాలీబాల్ మరియు నెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ గ్రామాలలో స్నేహభావం, ఐక్యత పెరగాలంటే క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడాకారులకు ప్రభుత్వం తరపున గానీ, తమ సంస్థ తరపున గానీ ఎటువంటి ప్రోత్సాహం అవసరమైనా అందించేందుకు ముందుంటామని తెలిపారు. వీరభద్రపురం యువత మండలానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదివాసీ యువతకు సుమంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్తీ పవన్, కల్తీ కిరణ్, చీమల కిరణ్ తేజ, కంగాల సాయి, గడిగ వినోద్, గడిగ గణేష్, పూనెం సాయికిరణ్, సోలం సుధీర్ రాజు, పూనెం భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**○ఎంఈవో యదుసింహరాజు**



**బూర్గంపహాడ్ మార్చి 13 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గం పహాడ్ మండలంలో శనివారం నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు బూర్గం పహాడ్ ఎంఈవో యదుసింహ రాజు శుక్రవారం తెలిపారు. మండల కేంద్రమైన బూర్గం పహాడ్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, ఉప్పుసాక ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీటి, మరుగుదొడ్ల వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలో ఆయా పాఠశాలలకు సంబంధించి 640 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, పరీక్షా కేంద్రాల్లో 36 మంది ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు 8 మంది వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష జరుగుతుందని, విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కోరారు.



## బాలుర వసతిగృహం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనాలు పరిశీలన

**చంద్రుగొండ, మార్చి 13(జనంసాక్షి):**
చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక బాలుర వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదని ఎంపీడీవో బయ్యార అశోక్, స్థానిక స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి పరిశీలించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పాఠశాల బాలురు వసతి గృహంలో ఉన్న వసతులను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న అన్ని రకాల సదుపాయాలు అందుతున్నాయా లేవా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని తెలిపారు. నాణ్యమైన కోడిగుడ్లు,చికెను తో మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని భోజనం వండే సమయంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాన్, సెక్రటరీ ప్రశాంత్, ఉప సర్పంచ్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



**చంద్రుగొండ,మార్చి 13(జనంసాక్షి):**
చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి పదవతరగతి పరీక్షలు జరుగునున్న నేపథ్యంలో పాఠశాలలోని పరీక్షా కేంద్రాలను స్థానిక ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఎంఈఓ సురయ్యలు పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, ఫ్యాన్లు, వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష జరిగే తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని డాక్టర్ వెంకట ప్రసాద్కు తెలియజేశారు. చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అయ్యన్నపాలెం సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా ఒక్కొక్క సెంటర్లో 140 మంది చొప్పున విద్యార్థులు పరీక్షలకు హాజరుగానున్నారు. వీరి వెంట ఎంపీ ఓ ఖాన్,సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి,ఉపసర్పంచ్ రామకృష్ణ, సెక్రటరీ? ప్రశాంత్, రాయల రమేష్, ఇన్చార్జి హెడ్మాస్టర్ కౌసర్ లు ఉన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్‌తో హల్చల్ చేస్తున్న యువకులు

### ఆర్. వి కాంప్లెక్స్ బస్టాండ్ సెంటర్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయాలి

**మధిర, మార్చి 13 (జనంసాక్షి) :**
మధిర పట్టణంలో కొంతమంది యువకులు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ హల్చల్ చేస్తున్నారు. సైలెన్సర్ లేని బైక్స్, నెంబర్ ప్లేట్స్ లేని బైక్స్‌తో రోడ్లపై వేగంగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ బైక్స్ అధిక శబ్దంతో తిరుగుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు.రోడ్లపై వేగంగా బైక్స్ నడపడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు. దీంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డు దాటేందుకు కూడా ఇబ్బంది పడుతున్నారు.సైలెన్సర్ తొలగించిన బైక్స్ వల్ల భారీ శబ్దం వినిపిస్తూ కాలనీల్లో నివసించే ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరుగుతున్న బైక్స్ కారణంగా ఏదైనా ప్రమాదం జరిగినా గుర్తించడం కష్టమవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై స్థానికులు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేస్తూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న యువకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సైలెన్సర్ లేని బైక్స్, నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై కేసులు నమోదు చేసి కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## కుబేర ఆంజనేయస్వామి నూతన కమిటీ-చైర్మన్‌గా ఆచంటిశ్రీనివాసరావు



**పెనుబల్లి, మార్చి 13 (జనం సాక్షి)**
పెనుబల్లి మండలం పెనుబల్లి బిసి కాలనీ వద్ద నూతనంగా ప్రతిష్ట కానున్న కుబేర ఆంజనేయస్వామి విగ్రహ కమిటీని గ్రామస్తులు శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ గా ఆచంటి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు గా బొర్రా కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గా తాండ్ర రాజేశ్వరరావు, కోశాధికారి గా జిల్లెళ్ళ వెంకటేశ్వరరావు (జె. వి.) లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా సుక్కు, బిక్కు, నాగయ్య, గోగా, చంద్రం, సలహాదారులు గా మిట్టపల్లి నరేంద్ర, పామర్తి శ్రీనివాసరావు, అనుమోలు సాంబశివరావు, నాయుడు గోవర్ధన్, గోదా శ్రీను, నాగుబండి ప్రభాకర్, ఆచంటి రమేష్,ప్రచార కార్యదర్శులు గా పాలెపు సతీష్, కేతేపల్లి మదన్, బెజవాడ రాకేష్ తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# కవిత జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పండ్లు, బ్రెడ్ పంపిణీ

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా జిల్లా నాయకులు ఎస్ కె మస్తాన్ అధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలో గల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు శుక్రవారం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. అనంతరం జాగృతి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా జాగృతి రాష్ట్ర నాయకులు కెవెల్ఎన్ రావు , ఎస్ కె మస్తాన్ లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కవిత విశేషమైన కృషీ చేశారన్నారు.పార్లమెంట్ లో మహిళా బిల్లు చట్టంగా రూపొందడానికి, బిసి లకు విద్యా, ఉద్యోగాలు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ సాధనకు పోరాటం చేసారన్నారు. ఇటీవల ఖమ్మలో వెలుగుమట్ల గ్రామంలో ఇండ్ల కూల్చివేత బాధితుల పక్షాన నిలబడి నిరాహార దీక్ష చేసిన ఫలితంగా ప్రభుత్వం దిగి వచ్చి బాధితులకు న్యాయం చేయడం కవిత పోరాట ఫలితం అన్నారు. ప్రధాన ప్రతిపక్షాలు ప్రజల సమస్యల పట్ల పోరాటం చేయడంలో విఫల మైతే, కవిత ప్రశ్నించే గొంతుక అయి బాధితుల పక్షాన నిరంతరం నిల బడుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో కె. సత్యనారాయణ రెడ్డి, సొదశోతు బిక్షం, మామిడి పన్నీరు, నర్సింహ రావు, పి. నర్సింహ రావు, వేణు, బానోతు నర్సింహ , వెంకట కృష్ణ, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## వద్దిరెడ్డిగూడెంలో నాగిరెడ్డి వర్ధంతి వేడుకలు

### హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు మార్చి 13 (జనంసాక్షి) :**
గుర్రంపోడు మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామంలో మేకల నాగిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాగిరెడ్డి చిత్రపటానికి పూలు సమర్పించి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డి సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి కుమారులు, సోదరులు కోటిరెడ్డి, సైదిరెడ్డి నారాయణరెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, అభిమానులు హాజరై నాగిరెడ్డికి శ్రద్ధాంజలి ప్రకటించారు.

## ఒలంపియాడ్ జాతీయ స్థాయి అవార్డుల ప్రధానోత్సవం



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
ఒలంపియాడ్ జాతీయ స్థాయి అవార్డుల ప్రధానోత్సవం 2025-26 విధ్యాసంవత్సరానికి గాను హైదరాబాద్ లోని భారతీయ విధ్యాభవన్ లో ఇండియన్ బ్రిలియంట్ అవార్డుల ప్రధానోత్సవం వైభవంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలనుంచి ఎంపికైన ప్రతిభావంతులైన విధ్యార్థులకు ఈ వేడుకల్లో పురస్కారాలు బహుకరించారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని గ్రీన్ఉడ్ పాఠశాల విధ్యార్థులు నేషనల్, స్టేట్, డిస్ట్రిక్ట్ విభాగాలలో విజేతలుగా నిలిచి, షీల్డ్, సర్టిఫికెట్స్ గెలుచుకున్నారు. విద్యార్థులు ఐ.వేణుగోపాల్, పి. రక్షక్, పి.ఇషిత, పి. సారిక, యం. సుహాస్ లు బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాల ఛైర్మన్ తుమ్మ లూర్దు మార్రెడ్డి, డైరెక్టర్ తుమ్మ సరిత, ప్రిన్సిపల్ రాజ రెడ్డి విజేతలుగా నిలిచిన విధ్యార్థులను అభినంధించారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**రామన్నపేట, మార్చి 13 (జనంసాక్షి):**
మండలంలోని వెల్లంకి గ్రామంలోఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే శ్రీ శంభు లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య,మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి,బర్ల బాబురావు, ప్రధాన కార్యదర్శి కనుతాల శశిధర్ రెడ్డి, ఈడెం స్వరూప స్మారక ట్రస్ట్ చైర్మన్ ఈడెం శ్రీనివాస్,కమిటీ సభ్యులు కర్రె సంతోష్ ,దేవరకొండ ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.





## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ప్రముఖ వ్యాపారవేత్త మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిల్లీ ప్రవీణా డిజైనింగ్, కంప్యూటర్ అండ్ మగ్గం వర్క్స్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం లిల్లీ ప్రవీణా డిజైనింగ్, కంప్యూటర్ అండ్మగ్గం వర్క్ నిర్వాహకురాలు చిలుముల ప్రవీణారెడ్డి మాట్లాడుతూ మహిళల కొరకు లేటెస్ట్ డిజైన్లతో అన్ని రకాల డ్రెస్సుల టైలరింగ్ తమ ప్రత్యేకత అని తెలిపారు. మహిళలు తాము అందించే సేవలను వినియోగించుకొని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుముల నిరంజన్ రెడ్డి, ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆగ మోత్కూర్ శివారులో పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి

- ఎనిమిది మందిపై కేసు నమోదు
- ఇద్దరు పట్టుబడగా ఆరుగురు పరారీ
- నగదు, స్కూటీ, ఫోన్లు స్వాధీనం
- ఎస్సై కృష్ణయ్య

**మాడుగులపల్లి, మార్చి 13(జనంసాక్షి):**
మండల పరిధిలోని ఆగ మోత్కూర్ గ్రామ శివారు లో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా, మరో ఆరుగురు పరారయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మాడుగుల పల్లి ఎస్సై కృష్ణయ్య శుక్రవారం మీడియాకు వెల్లడించారు.

**ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం**
గురువారం మధ్యరాత్రి సమయంలో ఆగ మోత్కూర్ శివారులో కొంతమంది వ్యక్తులు గుంపుగా చేరి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి రైడ్ చేయగా, పోలీసులను చూసి నిందితులు పరుగులు తీశారు. అందులో ఇద్దరు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా పట్టుకోగా, మిగతా ఆరుగురు చీకట్లోకి పారిపోయారు. పారిపోయిన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారిలో పిల్లల మధు తండ్రి జానయ్య,అవిరెండ్ల సుదర్శన్ తండ్రి వెంకటయ్య, బంటు సైదులు తండ్రి రాములు, బొడ్డు శ్రీను తండ్రి పిచ్చయ్య, కంకణాల రవి తండ్రి బిక్షం, గూడపూరి మనోజ్ తండ్రి దానయ్య,నక్క శంకర్ తండ్రి చంద్రయ్య,వల్లపు దాసు పవన్ తండ్రి మోశయ్య ఉన్నారు. సంఘటన స్థలం నుండి 2,000 రూపాయల నగదు, ఒక స్కూటీ,రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణయ్య ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మాడుగులపల్లిలో గ్యాస్ దందా సామాన్యుడి జేబుకు చిల్లు

**మాడుగులపల్లి మార్చి 13 (జనంసాక్షి):**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ అస్తవ్యస్తంగా మారింది. సామాన్య ప్రజలకు సక్రమంగా అందాల్సిన వంట గ్యాస్, అక్రమార్కుల చేతిలో బ్లాక్ దందాగా మారుతోంది. గ్యాస్ ఏజెన్సీల వద్ద బుకింగ్ కావడం లేదనే సాకుతో, కొందరు మధ్యవర్తులు సిబ్బంది కుమ్మక్కై సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.




**అదనపు వసూళ్ల పర్వం**
ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే భారీగా అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కో సిలిండర్‌పై 300 నుండి 500 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ సామాన్యులను దోచుకుంటున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న వారికి రోజుల తరబడి నిరీక్షణ తప్పడం లేదు, కానీ అడిగినంత ధర చెల్లిస్తే మాత్రం గంటల్లోనే సిలిండర్ ఇంటి ముందు ప్రత్యక్షమవుతుండటం గమనార్హం.

**కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా?**
మండలంలోని పలు గ్రామాల్లో వినియోగదారులు గ్యాస్ కోసం ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. స్టాక్ లేదని సాకులు చెబుతూనే, మరోవైపు అనధికారికంగా అధిక ధరలకు విక్రయాలు జరపడం వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఈ దోపిడీ సాగుతోంది.

**ప్రజల డిమాండ్**
అధికారికంగా బుక్ చేస్తే గ్యాస్ రాదు కానీ, బ్లాక్‌లో కొంటే ఎన్ని కావాలన్నా ఇస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని మాపై ఈ అదనపు భారం ఏంటి? అని స్థానిక వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తక్షణ చర్యలు అవసరం**
పౌర సరఫరాల శాఖ అధికారులు (సివిల్ సప్లయస్ డిపార్ట్మెంట్ ) వెంటనే స్పందించి మండలంలో తనిఖీలు చేపట్టాలి.
అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న ఏజెన్సీలు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
గ్యాస్ పంపిణీలో పారదర్శకత ఉండేలా చూడాలి. మండలంలో ప్రజలు కోరుకుంటున్నారు.

## పదో తరగతి విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలి

**హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి**



**హాలియా, మార్చి 13 జనంసాక్షి:** పదో తరగతి విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని హాలియా పురపాలక సంఘాధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి సూచించారు. పరీక్షల సమయం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని, అందువల్ల ప్రతి విద్యార్థి ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. అలాగే పరీక్షల సమయంలో ఆతురత చెందకుండా ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి, తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాయాలని సూచించారు. సమయాన్ని సరిగ్గా వినియోగించుకోవడం ద్వారా అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించాలని చెప్పారు. పరీక్షల సమయంలో ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని, సరైన ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం అవసరమని తెలిపారు. అనవసర ఒత్తిడికి లోను కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి తీసుకు రాకుండా వారికి ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన మార్గదర్శనం అందించాలని కోరారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించి తమ పాఠశాల, తల్లిదండ్రులు, పట్టణానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** విద్యార్థినిలు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇమాంపేట కేజీబీవీలో స్ప్రెడ్ ఇంటర్నేషనల్ చైర్మన్ డాక్టర్ పటేల్ శ్రీధర్ రెడ్డి స్ప్రెడ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ నిధులు రూ.1.20 లక్షలతో ఏర్పాటు చేసిన మంకీ ప్రొటెక్ట్ గ్రిల్స్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థినిల భద్రతను దృష్టిలో పెట్టుకొని స్ప్రెడ్ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి సహకారం తో మంకీ ప్రొటెక్షన్ గ్రీల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యా లయంను దత్తత తీసుకున్న దగ్గర నుండి ఇప్పటి వరకు అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.వాటిని విద్యార్థినిలకు అందజేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో విద్య, వైద్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యార్థినిలు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఇమాంపేట గ్రామ సర్పంచ్ నరిగె నాగేశ్వరి నాగరాజు,ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్, జిసిడిఓ పూలన్ దేవి, ఎస్ఓ నారాయణమ్మ, రుక్సానా, దుర్గభవాని, షాహిన్, కాంచన, రాధిక,సోనా బేగం, రాధిక, దేవి,జ్యోతి, నిర్మల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల కార్యకర్తలకు నేనున్నానంటూ.. విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అభయం..

**కార్యకర్తకు అండగా విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆర్థిక సాయం అందజేత**




**గుర్రంపోడు, మార్చి 13 (జనంసాక్షి)** కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మరోసారి నిరూపించారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, వార్డు సభ్యుడు పగిళ్ల రమేష్‌కు ఆయన భరోసానిచ్చారు.గత కొంతకాలంగా మోకాలి నొప్పితో బాధపడుతున్న పగిళ్ల రమేష్, ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుత్తా అమిత్ రెడ్డి గారు వెంటనే స్పందించారు.ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్న రమేష్‌తో అమిత్ రెడ్డి గారు ఫోన్‌లో స్వయంగా మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, "ఏమీ కాదు, ధైర్యంగా ఉండండి" అని మనోధైర్యాన్ని నింపారు. రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రమేష్‌కు అమిత్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పగిళ్ల రమేష్ లాంటి నిబద్ధత గల కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టమైన హామీ ఇచ్చారు. తమ నాయకుడు ఫోన్ చేసి మాట్లాడటంతో పాటు ఆర్థికంగా ఆదుకోవడం పట్ల రమేష్ కుటుంబ సభ్యులు మరియు స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో 'నల్లగొండ గుత్తా యువ సైన్యం' ప్రతినిధులు పాల్గొని, అమిత్ రెడ్డి గారి తరపున రమేష్‌కు అండగా నిలిచారు.

## ఏకపక్ష నిర్ణయంతో సస్పెండ్ చేయడం సరికాదు

**కాంగ్రెస్ నాయకులు జంగిలి వెంకటేశ్వర్లు, కొదమగుండ్ల నాగరాజు**



**నేరేడుచర్ల, మార్చి 13 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎంతోకాలంగా పనిచేస్తున్న మమ్ములను ఏకపక్షంగా నిర్ణయము తీసుకొని సస్పెండ్ చేయటం సరికాదని రామాపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిలి వెంకటేశ్వర్లు ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు కొదమగుండ్ల నాగరాజు విచారం వ్యక్తం చేశారు.శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం 07 వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ విషయంలో మాకు తెలియకుండా,రెండు మూడు పార్టీలు మారిన వ్యక్తికి,ప్రజల్లో వ్యతిరేకత ఉన్న కూడా, పార్టీ బి ఫామ్ కేటాయించారని అన్నారు. దశాబ్దాలుగా ఎమ్మెల్యే ,ఎంపీ ఎలక్షన్లో ,పార్టీ గెలుపు కోసం కృషి చేశామని, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి తమని ఓటు కూడా అడగలేదని, తమని కలువ లేదని,మొదటి సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి, బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వక పోతే ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఓడిపోయారని, ప్రస్తుతం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత ఉన్న కూడా కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ పొంది, ప్రజా వ్యతిరేకతతో ఓడిపోయారని తెలిపారు.ఓడిపోయిన వ్యక్తి మాట విని పార్టీ నుంచి మమ్ములను సస్పెండ్ చేయడం సరికాదన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**గ్రామ సర్పంచ్, కుంచాల శ్రీనివాస్ రెడ్డి**

**తుంగతుర్తి మార్చి 13 (జనం సాక్షి)** ప్రస్తుత సీజన్లో పశువులకు సోకే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించి మాట్లాడారు, ప్రస్తుత సీజన్లో పశువులకు వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు, ఈ టీకాల కార్యక్రమం నేటినుండి ఈనెల 16వ తేదీ వరకు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ మేరకు గ్రామంలో 107 పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ఏ నరేష్, గ్రామ ఉపసర్పంచ్ వెలిశాల సరిత, పశువైద్య సిబ్బంది రవి, రాజశేఖర్, లింగయ్య, శ్రీనుతో పాటు రైతులు పాల్గొన్నారు



# సుధా బ్యాంక్ పనితీరుకు ఫైవ్ స్టార్ రేటింగ్ తార్కాణం




**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో శుక్రవారంసుధా బ్యాంక్ 52వ సర్వసభ్య సమావేశంను వాటాదారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం లో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ సుధా బ్యాంకు కి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారంను ప్రధానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మోటివేషనల్ ట్రైనర్ ఆకెళ్ళ రాఘవేంద్ర మాట్లాడుతూ సుధా బ్యాంక్ సాధించిన ఈ ఘనత సూర్యాపేట జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు.అద్భుతమైన పనితీరుకు క్రమశిక్షణకు ప్రామాణికంగా ఫైవ్ స్టార్ రేటింగ్ ఇచ్చారని బ్యాంకుతో అనుబంధం కలిగిన ప్రతి ఒక్కరూ గర్వపడే పర్వదినమని అన్నారు. సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ నిర్వహణలో ప్రతి సంవత్సరం ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ సుధా బ్యాంక్ అగ్రశ్రేణి బ్యాంకుగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాటాదారుల పక్షాన గందూరి శంకర్, పెద్దిరెడ్డి రాజా ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ ఇందిరా పర్యవేక్షణ చేశారు.బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, డైరెక్టర్స్ ఏపూరి శ్రవణ్ కుమార్,డాక్టర్ మీలా సందీప్ ,అప్పం శ్రీనివాస్, తోట శ్యాం ప్రసాద్, డాక్టర్ మిన్న విజయలక్ష్మి, అనంతుల శారద, బాణావత్ సుజాత, స్వామి వెంకటేశ్వర్లు, ఇరుకుల్లా చెన్నకేశవ రావు, వెంపటి వెంకటరమణ, రింగు లక్ష్మీనారాయణ, భువనగిరి భాస్కర్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలి



పది ప్రధాన అంశాలను తీసుకొని వాటి పై అవగాహనతో పాటు,సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధి పై ప్రజలకుతెలియజేసేందుకు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ఇందులో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్దేశించడం జరిగిందని, అంతేకాక అన్ని ప్రభుత్వ సంస్థలు,కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలపారు.ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటిస్తే సమస్యలు తెలుస్తాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవోలు గ్రా మ వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఏప్రిల్ 2 న నిర్వహించనున్న గ్రామసభలలో వాటిని చదివి వినిపించాలని, అదేవిధంగా ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలలో,మున్సిపల్ పట్టణాలలో చర్చించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఎల్ -3 నుండి ఎల్- 1 కు వచ్చిన కొన్ని ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని , ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేపటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని ,జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. యుద్ధ నేపథ్యంలో నెలకొన్న ఎల్పీజీ గ్యాస్ కొరతపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని, వాణిజ్యపరమైన సిలిండర్లకు మాత్రమే కొరత ఉందని అందువల్ల ప్రజలు అపోహలను నమ్మవద్దని, దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయమై గురువారమే ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను అక్రమంగా కమర్షియల్ కు వాడిన 16 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు, మార్గదర్శకత్వాన్ని నెరవేర్చే విధంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారు లందరుకలిసికట్టుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారు ఉన్నారని, వారికి విద్య ,వైద్యానికి పూర్తి సహకారం అందించాలని,యూరియాకు సంబంధించి మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా తమకు కేటాయించాలని, వైటిపిఎస్ కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలనికలెక్టర్ ని ఆయన విజ్ఞప్తి చేశారు .ప్రజాభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, నియోజకవర్గంలో తాగునీరు, విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని, ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకోవాలని, రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడ పట్టణంలో చెవి, ముక్కు, గొంతు ప్రత్యేక ఆసుపత్రి,ప్రస్తుత ఆసుపత్రిని స్థాయి పెంచడం, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, రింగ్రోడ్డు ఏర్పాటు, విద్య ,వైద్యానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని, పేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం గతం నుండి ఎన్నో. సంస్కరణలు తెచ్చిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డియస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,మున్సిపల్ కౌన్సిలర్ లు, నియోజకవర్గం లోని సర్పంచ్ లు, వార్డ్ మెంబర్ లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్ల జీవితం ఆదర్శప్రాయం

### కుమ్మరి సంఘం అధ్యక్షుడు సిలివేరు నర్సింహా



**సంస్థాన్ నారాయణపురం. మార్చి 13. (జనంసాక్షి):** కవయిత్రి మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని సంస్థాన్ నారాయణ పురం కుమ్మరి సంఘం అధ్యక్షుడు సిలివేరు నర్సింహా అన్నారు. శుక్రవారం యాదాద్రి భువన గిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మొల్ల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ ఇలాంటి విద్యాబుద్ధులు నేరువ కుండానే కవయిత్రి మొల్ల తెలుగులోకి రామాయణాన్ని అనువదించడం గొప్ప విషయం అన్నారు. పట్టుదల ఉంటే ఎలాంటి పని అయినా చేయవచ్చని మొల్ల నిరూపించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు చిలివేరు వెంకటేష్, సిలివేరు సైదులు, కేహెచ్పిఎస్ వ్యవస్థాపకులు చిలివేరు అంజయ్య,తెలంగాణ బిక్షం,లారీ బిక్షం,శంకర్, అంజయ్య,సంజీవ, బిక్షమయ్య, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో వివాహ వార్షికోత్సవ సంస్కారం

**కొండమల్లేపల్లి, మార్చి 13 (జనంసాక్షి):**



హిందువులు ఆచరించే ప్రతి పూజలో యజ్ఞ యాగాలలో ఆరోగ్యం, ఆనందం, సత్ప్రవర్తన దాగి ఉందని వింజమూరు చంద్రమౌళి అన్నారు. హైదరాబాద్ రోడ్డులోని ఎస్వీ కాంప్లెక్స్ లో గల ప్రజ్ఞాపీఠ్ వద్ద అఖిల విశ్వ గాయత్రి పరివార్ శాంతి కుంజ్ హరిద్వార్ వారు కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన దాచేపల్లి వసంత వెంకటేశ్వర్లు వివాహ వార్షికోత్సవ సంస్కారాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు కుండీల గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలు పోకుండా మన హిందూ సంప్రదాయం ప్రకారం జన్మదిన సంస్కారం, వివాహ సంస్కారం నిర్వహించుకోవాలన్నారు . హిందూ సంప్రదాయంలో నిర్వహించే ప్రతి పూజలో ఆరోగ్యం దాగి ఉందన్నారు. భార్య భర్తలు రెండు శరీరాలు ఒకే ప్రాణమై జీవించాలన్నారు. దంపతులకు పూలమాలలు వేయించి యజ్ఞం చేయించి రెండు దీపాలను ఒకటిగా వెలిగించి పుష్పాలతో ఆశీర్వదించారు. మాతా గాయత్రీ దేవి, భగవాన్ పండిత శ్రీ రామశర్మ ఆచార్య, భగవతీదేవి శర్మల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని ఆశీర్వదించారు. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మారం వెంకన్న ప్రసన్న, వాసు, ఏరుకొండ రాము, యాద వరలక్ష్మి ధనుంజయ, దుండిగళ్ల వెంకటేశ్వర్లు, నడ్డి శంకర్, గాజుల వాణి, మంజుల, కృష్ణ, వేణు, నాగార్జున రెడ్డి, కొప్పెర చంద్రమౌళి, గిరి, నాగమణి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కొనసాగింపు

**భువనగిరి టౌన్, మార్చి 13 (జనం సాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని వార్డులు 21, 27, 33లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు. వార్డు సభ్యులు వంగేటి సుచరిత విజయ్ భాస్కర్, మహమ్మద్ బురానుద్దీన్, నాకోటి నాగేశ్ హాజరయ్యారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు మరియు సిబ్బంది కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని మొత్తం 35 వార్డుల్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ

### మున్సిపాలిటీలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం



**చండూరు, మార్చి 13 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా చండూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

**ఆస్పిరేషనల్ టాయిలెట్ ప్రారంభం:**

చండూరు పట్టణ కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం మెయిన్ సెంటర్లో కొత్తగా 'ఆస్పిరేషనల్ టాయిలెట్' నిర్మాణ పనులను ప్రారంభించారు.

**హెల్త్ క్యాంప్:**

స్థానిక గెస్ట్ హౌస్‌లో మున్సిపల్ పారిశుద్ధ్య మరియు కార్యాలయ సిబ్బంది కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు చేపట్టారు.

**పీపీఈ కిట్ల పంపిణీ:**

పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కవచాలైన పీపీఈ కిట్లు మరియు సబ్బులను మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు.

**పరిశుభ్రత చర్యలు:**

పట్టణంలోని సాయిబాబా దేవాలయం మరియు బస్టాండ్ ప్రాంతాల్లో ఉన్న వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రం చేశారు.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నాము. చండూరు సెంటర్లో ప్రజల అవసరాల కోసం టాయిలెట్లు నిర్మిస్తున్నాము త్వరలోనే బస్సు షెల్టర్ కూడా ఏర్పాటు చేస్తాము. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, పీహెచ్‌సీ డాక్టర్ రాజు, కౌన్సిల్ సభ్యులు రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోర్నెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్, వార్డు ఆఫీసర్లు, ఎన్వి రాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు సాహిత్య ఆది కవయిత్రి మొల్లమాంబ జయంతి



**పెన్ పహాడ్, మార్చి13 (జనం సాక్షి) :** తెలుగు సాహిత్య ఆదికవయిత్రి మొల్ల అని కుమ్మరి సంఘం నాయకులు నీలకంఠం జయరామకృష్ణ అన్నారు. తెలుగు తొలి మహిళా కవయిత్రి, మొల్ల రామాయణ సృష్టికర్త, ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు కుమ్మర సంఘం నాయకులు నీలకంఠం జయరామకృష్ణ ధరణి ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జయరామకృష్ణ, కుల సంఘ నాయకులు మాట్లాడుతూ మొల్ల అసలు పేరు ఆతుకూరి మొల్లమాంబ అని, ఆమె 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అని, ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించిందనీ అన్నారు. మొల్ల శ్రీ కృష్ణదేవరాయలవారి కాలంలోని వారని చరిత్రలో లిఖించబడి ఉన్నదని పేర్కొన్నారు. కవయిత్రి మొల్ల రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందిందనీ, రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి మహిళా రచయిత్రిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఇక మొల్ల రచనలను చదివినవారు మొల్ల రచనా శైలి చాలా సరళమైనదని, రమణీయమైనదని అంటారు. మొల్ల స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా, గోపవరం మండలం, గోపవరం గ్రామం. ఈ గ్రామం కడప పట్టణానికి 56 కి.మీ దూరంలో, బద్వేలుకు 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొన్ని మూలాల ఆధారంగా మొల్ల స్వంతంత్ర భావాలు కలిగి ఉండేదని, చిన్న తనంలోనే తల్లిని కోల్పోగా తండ్రి కేసనశెట్టి ఈమెను గారాబంగా పెంచారని ఈమెకు తండ్రి అంటే అమిత ఇష్టంతో ఆయనను వదిలివెళ్ళల్సి వస్తుందని వివాహం కూడా చేసుకోలేదని చరిత్ర చెబుతుంది. మొల్ల రామాయణం మొత్తం ఆరు కాండాలలో 871 పద్యాలతో కూడుకుంది. ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతి. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉండేదని సాహిత్యకారులు చెబుతుంటారని అన్నారు. కుమ్మరి ఆడపడుచును స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం పలువురు కుమ్మరి మహిళలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి దండ సునంద వెంకట్ రెడ్డి, నీలకంఠం వెంకటేశ్వర్లు వసంత, నీలకంఠం సత్యం సరస్వతి, చలిగంటి పుల్లారావు, నీలకంఠం మహేష్ శోభ, నీలకంఠం మంగమ్మ, నీలకంఠం సైదులు, సలిగంటి మధు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి కథనానికి వ్యవసాయ శాఖ అధికారుల స్పందన

## యూరియాను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించిన దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మి



**పి.ఏ.పల్లి,మార్చి 13(జనంసాక్షి)** గురువారం నాడు ఉమ్మడి పి.ఏ.పల్లి,గుడిపల్లి మండలాలలో అధిక ధరలకు యూరియా విక్రయం..! అనే జనంసాక్షి కథనానికి వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి శుక్రవారం దేవరకొండ డివిజనల్ వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి ఉమ్మడి పి.ఏ.పల్లి,గుడిపల్లి మండలాల్లోని అంగడిపేట స్టేజీ,రంగారెడ్డిగూడెం స్టేజీ మరియు గుడిపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఆమె మండల వ్యవసాయ శాఖ అధికారి రావుల పాండు తో పాటు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు.యూరియాను అధిక ధరలకు అమ్ముతున్నారా లేదా అనే విషయాన్ని రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా కొరత ఉన్న మాట వాస్తవమేనని,అదే విధంగా ఫర్టిలైజర్ దుకాణాల యందు యజమానులు యూరియాను అధిక ధరలకు అమ్ముతున్నారని తెలిస్తే అట్టి షాపులను సీజ్ చేస్తామని ఫర్టిలైజర్ నిర్వాహకులను హెచ్చరించారు.పి.ఎ.సి.ఎస్ ద్వారా ఉమ్మడి మండలానికి యూరియా ఎక్కువ దిగుమతి అయ్యే విధంగా జిల్లా అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఆమె వెంట పి.ఏ.పల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి రావుల పాండు పాల్గొన్నారు.

# కరెంటు కోతలపై బీజేపీ ఆందోళన :డీఈకి వినతిపత్రం



**భువనగిరి టౌన్, మార్చి 13 (జనంసాక్షి)** పట్టణంలో కొనసాగుతున్న కరెంటు కోతలు, లో వోల్టేజ్ సమస్యలపై భారతీయ జనతా పార్టీ నాయకులు ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తాడూరి బాలశంకర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డీఈకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. లో వోల్టేజ్ కారణంగా రైతుల మోటార్లు, స్టార్టర్లు, కేబుల్ వైర్లు కాలిపోతుండడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్నం పెట్టే రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రభుత్వాలు ఎక్కువకాలం నిలబడవని హెచ్చరించారు.రైతులకు తక్షణమే 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పాదరాజు ఉమాశంకర్ రావు, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, 19వ వార్డు కౌన్సిలర్ బండారు స్వర్ణలత, మంగు నరసింహారావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, కొలిచిలిమా మల్లికార్జున్, ఉషా కిరణ్, కిషన్ జి, నామోజు ఉపేష్, జెర్రి పోతుల భరత్, రావుల సంతు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సర్పంచ్ విక్రమ్



**రామన్నపేట, మార్చి 13 (జనంసాక్షి):** మండలంలోని ఇంద్రపాలనగరంలో మతసామరస్యానికి ప్రతీకగా గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ సభ్యులు,యువ నాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్,ముస్లిం మతపెద్దలు,ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లకు వేల కోట్లు? విద్యార్థుల ఫీజులకు నిధులు లేవా?

## జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహస్వామి



**భువనగిరి టౌన్, మార్చి 13 (జనంసాక్షి)** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి, వచ్చే బడ్జెట్‌లో ఫీజుల కోసం కనీసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఈనెల 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న ఫీజు పోరు దీక్ష వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా కొత్త నరసింహస్వామి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తరువాత ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తామని, బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులను ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చిన ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఫీజుల బకాయిలు చెల్లించాలని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తుంటే ఖజానా ఖాళీగా ఉందని ప్రభుత్వం చెబుతుండటం సరైంది కాదన్నారు.ఏడు వేల కోట్ల ఫీజుల బకాయిలు ఇవ్వలేని ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో బడా కాంట్రాక్టర్లకు సుమారు 70 వేల కోట్ల రూపాయలు ఎలా చెల్లించిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో భారీగా అప్పులు చేసి, ఆ భారం బడుగు ప్రజలపై మోపుతూ సంపదను పెద్ద కాంట్రాక్టర్ల కు పంచుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం మరోవైపు భారీ ఖర్చులతో విగ్రహాలు ఏర్పాటు చేయడం సమంజసం కాదని అన్నారు. విద్యార్థులకు అవసరమైంది స్కూటీలు, ఇతర హామీలు కాదని, గౌరవంగా చదువుకునేలా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కావాలని స్పష్టం చేశారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడం వల్ల రాష్ట్రంలో పలు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు బాధాకరమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో పది వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మార్చి 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ఫీజు పోరు దీక్షలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాబన్ కార్ వెంకటేష్, జిన్న మల్లేష్ ముదిరాజ్, సిరిపురం శివకుమార్, సతీష్ యాదవ్, మహేష్, సంతు, విఘ్నేశ్వర్, రాజు, విద్యార్థి సంఘం నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన 41 గ్యాస్ సిలిండర్లు సీజ్ చేసిన పోలీసులు

- ◆గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టించిన, అక్రమ మార్గంలో అమ్మిన చట్టపరమైన కఠిన చర్యలు
- ◆గ్యాస్ సరఫరా ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలి
- ◆సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నమ్మదగిన సమాచారంపై సూర్యాపేట పట్టణ పోలీసులు, స్పెషల్ బ్రాంచ్ పోలీస్ సిబ్బంది సూర్యాపేట పట్టణంలో పిఎస్ఆర్ సెంటర్ నందు ఒక షాపులో తనిఖీలు నిర్వహించగా అందులో అక్రమంగా నిల్వచేసిన 41 సిలిండర్లు గుర్తించి సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 21 గృహ ఉపయోగకరమైన, 20 వాణిజ్యపరమైన సిలిండర్లు ఉన్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే గ్యాస్ సిలిండర్లను అక్రమ మార్గంలో అమ్మిన, అక్రమంగా నిల్వ చేసిన, కృత్రిమ కొరత సృష్టించిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ ఉపయోగకరమైన గ్యాస్ సిలిండర్లను వాణిజ్యపరంగా అమ్మకూడదని అన్నారు. ప్రజల ఉపయోగాలు, హాస్పటల్ వినియోగానికి నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను అక్రమ మార్గంలో తరలించినా, గ్యాస్ నిల్వలపై, గ్యాస్ ధరలపై ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. నిబంధనల ప్రకారం సంబంధిత ఏజెన్సీలు గ్రామాలలో, పట్టణాలలో వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సకాలంలో అందిస్తాయని అన్నారు. ప్రజలు ఆందోళన చెంది గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరవద్దని, గ్యాస్ టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించవద్దని అన్నారు. గ్యాస్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా నకిలీ వ్యక్తులు గ్యాస్ ను బుక్ చేసినట్లయితే అలాంటి వారిని గుర్తించాలని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న ఏజెన్సీలు బాధ్యతగా ఉండాలని కోరారు. గ్యాస్ అమ్మకాలకు సంబంధించి పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని, పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

### జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నేటి నుండి ఏప్రిల్ 16 వరకు జిల్లాలో జరిగే 10వ తరగతి పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజలు గుంపులుగా చేరడంపై నిషేధ ఆజ్ఞలు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కె.నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు,ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.



# స్నేహం, ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్..

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్

**హాలియా, మార్చి 13 జనంసాక్షి:** అనుముల మండలం అలీనగర్ గ్రామంలో రాష్ట్ర మాజీ సహకార వ్యవసాయ బ్యాంకు చైర్మన్ యడవల్లి విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదని, అది స్నేహం, ఐక్యత, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో శాంతి సామరస్యాలు నెలకొనాలంటే అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్ష విరమణలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వడ్డే సతీష్ రెడ్డి, చాపల సైదులు, ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ సర్వర్, వార్డు సభ్యులు యాకుబ్, జహంగీర్, మౌలానా షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

**నూతనకల్ మార్చి13( జనం సాక్షి)** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి నూతనకల్ మండలంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశం మండల విద్యాధికారి రాముల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ మరియు విజయ మేరీ స్కూల్ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిం టెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు మండల విద్యాధికారి తెలిపిన వివరాల ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ పరీక్షా కేంద్రంలో 212 మంది విద్యార్థులు, విజయ మేరీ స్కూల్ కేంద్రంలో 200 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు ఈ రెండు కేంద్రాలకు కలిపి 29 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేలా అధికారులు ఇన్విజిలేటర్లు కృషి చేయాలని సూచించారు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్

**రామన్నపేట, మార్చి 13 (జనంసాక్షి):** విద్యార్థులు పరీక్షలపై భయాన్ని వీడి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలనిఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించగా అందులో భాగంగా టాలెంట్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులను అందజేశారు. మండల కేంద్రం లోని క్రిష్ణవేణి టాలెంట్ హై స్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు అభినందన సభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఉదయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా ఎలాంటి భయాందోలనకు గురి కాకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని, పరీక్షల సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్స్ వాడొద్దని, సరైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పరీక్షలు రాసి వారికి, వారి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, యాదాద్రి జిల్లాలో రామన్నపేట మండలం మొదటి స్థానంలో వచ్చే విధంగా విద్యార్థులు మంచి ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో మొదటి బహుమతి క్రిష్ణవేణి టాలెంట్ హై స్కూల్ సుంచు ప్రణతి, ద్వితీయ బహుమతి వివేకనందాస్ హై స్కూల్ కట్ట హారిణి సాధించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు బుంగ చంటి, ఎరుముల శంకర్, భుఖ్య సంతోష్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.



## పది పరీక్షలకు ఏర్పాటు పూర్తి.

**మేళ్లచెరువు( జనంసాక్షి):** నేటి నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. పరీక్షల నిర్వహణకు నాలుగు సెంటర్లను ఏర్పాటు చేశామని, మేళ్లచెరువు జడ్పిహెచ్ఎస్ కేంద్రంలో 151 మంది విద్యార్థులు, అభ్యాస్ స్కూల్ కేంద్రంలో 180 మంది విద్యార్థులు, కృషి ఏ స్కూల్లో 162 విద్యార్థులు, కృషి బి స్కూల్లో సెంటర్ నందు 180విద్యార్థులు, మొత్తం 673 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఎంఈఓ తెలిపారు. ఇందుకుగాను గాను ఎనిమిది కేంద్రాలలో 36 మంది ఇన్విజిలేటర్లు,చీఫ్ సూపరడెంట్ నలుగురు, నలుగురు సిట్టింగ్ స్కాడ్స్ విధులు నిర్వహించనున్నారని, ఆయన అన్నారు. పరీక్ష సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు కూడా చేశామని ఎంఈఓ అన్నారు. పరీక్షా సెంటర్ల వద్ద పోలీసు వారు 144 సెక్షన్ విధించారని,పరీక్షా సెంటర్ సమీపంలో గల జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. విద్యార్థులకు తాగునీరు,ఫ్యాన్లు,ఎలక్ట్రిసిటీ సౌకర్యాలను అన్ని సిద్ధం చేశామని ఎంఈఓ తెలిపారు.

# ఘనంగా ముగిసిన కాన్ప్లియన్స్ 2కే26 ఉత్సవాలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి13(జనంసాక్షి):** మండలంలోని దేశ్ముఖి గ్రామంలో భువనగిరి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా సైనిక డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహించిన కాన్ప్లియన్స్ 2కే26 ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సుమారు 30 కళాశాలల విద్యార్థినులు పాల్గొని క్రీడలు, సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రతిభా ప్రదర్శనలు మరియు వివిధ పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ముగింపు వేడుకల్లో విద్యార్థినుల ఫైనల్ కాంటిజెంట్ మార్చ్, బ్యాండ్ ట్రూప్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్న అధ్యాపకులను సత్కరించారు. స్టాల్స్ విభాగంలో మహీంద్రా హిల్స్ డిగ్రీ కళాశాల ప్రథమ స్థానం సాధించి రూ.25,000 బహుమతి అందుకోగా, సిరిసిల్ల గురుకుల డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానం (రూ.15,000), బోనగిరి గురుకుల డిగ్రీ కళాశాల తృతీయ స్థానం (రూ.10,000) పొందాయి. అథ్లెటిక్స్ వ్యక్తిగత ఛాంపియన్‌గా ఎన్. ప్రవళిక (నల్గొండ) నిలిచారు. అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్‌గా నల్గొండ గురుకుల డిగ్రీ కళాశాల, క్రీడల ఓవరాల్ ఛాంపియన్‌గా భువనగిరి గురుకుల మహిళా సైనిక డిగ్రీ కళాశాల, ఓవరాల్ ఛాంపియన్‌గా మహీంద్రా హిల్స్ డిగ్రీ కళాశాల నిలిచాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ డాక్టర్ పి.ఎస్.ఆర్. శర్మ, డిప్యూటీ సెక్రటరీ రుత్మని, మల్టీ జోనల్ ఆఫీసర్ రజిని, స్టేట్ ఆఫీసర్ నిర్మల, జోనల్ ఆఫీసర్లు అరుణకుమారి, లక్ష్మాంజలి, సర్పంచ్ దుర్గం జంగయ్య యాదవ్, ఉపసర్పంచ్ నూకల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్ విందు

## సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, మార్చి 13 ( జనంసాక్షి ) :** పవిత్ర గ్రంథం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసాలు దీక్షలు, ఆధ్యాతిక్మక చింతన, దానాలు, ధర్మాలు చేపడతారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక రాకతో ముగుస్తుంది. ఈద్ ఉల్ ఫితర్ పండుగతో రంజాన్ పండుగ ముగుస్తుంది. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత ఐక్యత మత సామరస్యానికి ప్రతీక అని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముస్లిం సోదరులకు మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డు లోగల మదీనా మస్జిద్ లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ మానవత్వానికి అద్దం పట్టే ధర్మసూత్రాలు ఇస్లాంలో ఉన్నాయన్నారు. నమాజ్ దగ్గర నుండి రోజు వారు అవలంబించే పద్ధతులు ఎన్నో మంచి విషయాలు ఇస్లాం నుండి ఆదర్శంగా తీసుకోవచ్చు అన్నారు. ప్రపంచంలోని ప్రతి ముస్లిం ఐదు ప్రాథమిక విధులను తప్పనిసరిగా పాటిస్తారన్నారు. అవి ఈమాన్, నమాజ్, జకాత్, రోజా, హజ్ అనే విధులను విధిగా ఉంటాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు దాత సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొడిదల వెంకటయ్య, వార్డు సభ్యులు వస్కుల బక్కలయ్య, బూడిద మల్లేష్, అందుగుల వెనకటేష్, ఎండి సలాం సహాబ్, నజీర్ మౌలానా, సయ్యద్ నూరోద్దీన్, హంజద్ సహాబ్, షుకూర్, ముజీబ్, డాక్టర్ నిరంజన్ సహాబ్, అల్లాభకాష్, ఎండి ఖాదర్, ఎండి అన్వర్, అబ్దుల్ లతీఫ్, డ్రీమ్ హోమ్స్ హౌస్ ప్లానర్ ఫయాజ్, సాదిక్ అలీ, ఎండి ఆరిఫ్, ఖాజా మొహినూద్దీన్, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలు అందజేత

కనగల్లు, మార్చి 13 (జనం సాక్షి)

మండలంలోని ఎం గౌరారం ప్రాథమిక పాఠశాలకు మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను శుక్రవారం ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊరే లింగయ్య, ఉప సర్పంచ్ బీరెల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు ఉన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి..




**కనగల్లు, మార్చి 13 (జనంసాక్షి)**

నేటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్నిఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కనగల్ మోడల్ స్కూల్లో పరీక్ష కేంద్రం లో కనగల్, జి ఎడవెల్లి, కురంపల్లి, రేగట్టే, దోరేపల్లి, కనగల్ మోడల్ స్కూల్, కనగల్ కేజీబీవీ పాఠశాల లోపదవ తరగతి విద్యనభ్యసిస్తున్న 249 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలియజేశారు. 14.3.26 తెలుగు(శనివారం) 18.3.26 హిందీ (బుధవారం) 23.3.26 ఇంగ్లీష్ (సోమవారం),28.3.26 గణితం (శనివారం),2.4.26 పార్ట్ ఎ ఫిజికల్ సైన్స్ (గురువారం) 7.4.26 పార్ట్ ఎఎ బయాలజికల్ సైన్స్ (మంగళవారం),13.4.26 సాంఘిక శాస్త్రం (సోమవారం) 15.4.26 పేపర్ ఎ ఒకేషనల్ థిరీ(బుధవారం) 16.4.26 ఒకేషనల్ పేపర్ఎఎ పరీక్షలు కొనసాగుతాయని పరీక్ష జరిగే సమయం ఉదయం 9:30 నుంచి 12:30 వరకు జరుగుతుందని పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉంటుందని పేర్కొన్నారు.



## హెల్మెట్ వాడండి ప్రమాదాలు ఆపండి

**నూతనకల్ మార్చి13( జనంసాక్షి)**

మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో శనివారం రోడ్డు ప్రమాదాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రావుల నాగరాజు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, మద్యం తాగి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు కొటేష్ నాయక్, ఉప సర్పంచ్ బోల్క కొమరయ్య యాదవ్, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):** సూర్యాపేట మండలం కాసరబాద్ లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు వివిధ వేశాధారణలతో అలరించారు. డీఈఓగా డాకూరి శృతి, ఎంఈఓగా కొల్లు గౌరి, హెచ్ఎంగా చింత సహర్ష వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చర్లపల్లి వెంకటయ్య, ఉపాధ్యాయులు లింగమూర్తి, సైదా తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్పంచ్లల ఫోరం ఎన్నిక

### అధ్యక్షుడిగా షేక్ రహీముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కోడిద అపర్ణ

**నేరేడుచర్ల (జనంసాక్షి)**

మండలం సర్పంచుల పోరం ఎన్నికను శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా షేక్ రహీముద్దీన్ (సోమవారం సర్పంచ్) ప్రధాన కార్యదర్శిగా కోడిద అపర్ణ (చిల్లేపల్లి సర్పంచ్) ఉపాధ్యక్షులుగా మాలోతు నాగు నాయక్( బూర్గుల తండా సర్పంచ్) పర్వతం వెంకన్న (లాల్ లక్ష్మీపురం సర్పంచ్) కోశాధికారి గా వంగాల సుజాత (బోడలదిన్న సర్పంచ్). ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి సర్పంచులు పారేపల్లి సత్యనారాయణ చింతకుంట్ల వీరారెడ్డి ఊట్కూరి మాధవరెడ్డి బుర్రి శ్రీనివాస్ గజ్జి సరిత 6బానోతు మంగమ్మ బానోతు విజయ క్షణం సుభద్ర కొనుగంటి సుజిత దిండిగాల వనజ తదితరులు పాల్గొన్నారు



# గ్యాస్ కొరతపై యువజన కాంగ్రెస్ వినూత్న నిరసన

## ఖాళీ సిలిండర్లు, కట్టెలతో వంట చేస్తూ కేంద్రంపై ఆగ్రహం



**భువనగిరి టౌన్, మార్చి 13 (జనం సాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ అధ్యక్షతన భువనగిరి జిల్లా కేంద్రంలోని శాసనసభ్యుని క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద దేశంలో నెలకొన్న వంట గ్యాస్ కొరతపై యువజన కాంగ్రెస్ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. ఖాళీ గ్యాస్ సిలిండర్లు, కట్టెలతో వంట చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సహ ఇంచార్జ్ భవ్య జి (కర్ణాటక) పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామానికి, యువతలోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని సూచించారు.

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, యువజన వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, దేశంలో నెలకొన్న గ్యాస్ కొరత ప్రధాని మోడీ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అబద్ధాలు, అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు మోడీ పాలనను గమనిస్తున్నారని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వ విధానాలకు తగిన సమాధానం ఇస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ హరి ప్రసాద్ నాయక్, సహ ఇన్చార్జులు అరవింద్, కైసర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సురేష్, పుట్ట గిరీష్ కుమార్ గౌడ్, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షుడు బద్దం వాసుదేవ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని వరుణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏడుమేకల మహేష్ యాదవ్, దయ్యాల శ్రీశైలం, రేగు రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగురి బాలకృష్ణ, మంద గణేష్, మండల అధ్యక్షులు వలిగొండ, భువనగిరి, తూర్కపల్లి, పోచంపల్లి ప్రాంతాల నాయకులు ప్రవీణ్, కనుకుంట్ల కొండలు, సురేష్, సందీప్, రమేష్, శివతో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.